

సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 128 | శనివారం 14-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00

విద్యార్థుల హాస్టళ్ల మూసివేతపై శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం



- హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి తీవ్ర విమర్శలు
- ఓయూ వసతి గృహాలకు నీరు, విద్యుత్ నిలిపివేతపై ఆగ్రహం
- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఇబ్బందులు
- విద్యార్థులను బలవంతంగా ఇళ్లకు పంపడం సరికాదు
- ఆరు నెలల్లో 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?

2లో

గన్నవరం ఎయిర్‌పోర్టులో మాజీ మంత్రి తలసానికి ఘన స్వాగతం

- నవంబర్ 15 నుంచి 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ 18న నామినేషన్ల పరిశీలన
- నవంబర్ 19, 20 తేదీల్లో అప్పీళ్లకు అవకాశం
- నవంబర్ 21న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు
- అదే రోజు బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన
- నవంబర్ 26న పోలింగ్.. అదే రోజు ఓట్ల లెక్కింపు



2లో

సీఐఐ సదస్సుతో ఏపీకి 303 ప్రాజెక్టులు



- రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు
- పెట్టుబడుల రక్షణకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్
- పారిశ్రామిక సంస్కరణల్లో ఎస్క్రో ఖాతా ట్రెండ్ సెట్టర్
- వన్ ఫ్యామిలీ వన్ ఏఐ లక్ష్యం
- పీ4తో పేదల జీవన ప్రమాణాలు పెంచుతాం
- గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలకు పరిష్కారం
- 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

విశాఖపట్నం, **సత్యదీపిక ఉదయం**

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నిర్దేశిత గడువులోగా వాటిని కార్యరూపంలోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. విశాఖ పట్నంలో రెండు రోజుల పాటు నిర్వహిం చిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026 ముగింపు కార్యక్రమంలో ముఖ్య మంత్రి ప్రసంగించారు. ఈ సదస్సు ద్వారా రాష్ట్రానికి మొత్తం 303 ప్రాజెక్టులకు ప్రతిపాదనలు, తద్వారా రూ. 9.89 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు వెల్లడిం చారు. స్వచ్ఛ షహర్ కేటగిరీలో దేశంలోనే అత్యంత పరిశు భ్రమైన నగరంగా విశాఖ నిలవడం గర్వకారణమని సీఎం పేర్కొ న్నారు. ఇలాంటి అద్భుతమైన నగరంలో సీఐఐ భాగస్వామ్య సదస్సును నిర్వహిం చుకున్నామని తెలిపారు.

మిగతా 2లో

పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలి

-వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు రక్షణ కల్పించాలి
-ఎన్నికల ప్రక్రియలో సుప్రీంకోర్టు ఆదేశాలు పాటించాలి

ఇరాన్‌పై మళ్లీ దాడులకు నెతన్యాహు ఒత్తిడి!



- ట్రంప్‌పై నెతన్యాహు ఒత్తిడి
- వాషింగ్టన్‌లో మొసాద్ చీఫ్ రహస్య చర్చలు
- సీఐఏ డైరెక్టర్‌తో రోమన్ గోఫ్‌మన్ భేటీ
- విట్‌కాఫ్‌తోనూ సమావేశానికి సిద్ధం
- ఇరాన్‌పై సైనిక చర్యలకు ఇజ్రాయెల్ మొగ్గు
- దౌత్యపరమైన చర్చలకే ట్రంప్ ప్రాధాన్యం
- మరోసారి దాడులపై అమెరికా అధ్యక్షుడి విముఖత
- ఇరాన్‌పై ఆంక్షలు, నౌకల దిగ్బంధంపైనా పరిశీలన
- రాజకీయ సంక్షోభంలో నెతన్యాహు ప్రభుత్వం

మిగతా 2లో



ప్రభుత్వ సహాయక, పునరుద్ధరణ చర్యలు అభినందనీయం

- రెండు రోజుల్లోనే విద్యుత్, మొబైల్, రహదారి కనెక్టివిటీ పునరుద్ధరణ ప్రశంసనీయం
- ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాల సేవలు అభినందనీయం
- కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్
- మురసు తుపాను ప్రభావంతో రూ.2,484.43 కోట్ల నష్టం

అమరావతి, **సత్యదీపిక ఉదయం**

మురసు తీవ్ర తుపాను కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేయడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఎనిమిది మంది సభ్యుల అంతర్ మంత్రిత్వ శాఖల కేంద్ర బృందం శుక్రవారం రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సీఈఓ ప్రఖర్ జైన్ కేంద్ర బృందానికి తుపాను తీవ్రత, రాష్ట్రంలో జరిగిన నష్టం, ప్రభుత్వం చేపట్టిన ముందస్తు సన్నద్ధత, సహాయక, పునరుద్ధరణ చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ

- మిగతా 2లో పేజీలో

తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్

- నవంబర్ 26న పోలింగ్, అదే రోజు మధ్యాహ్నం నుంచి ఓట్ల లెక్కింపు
- షెడ్యూల్ విడుదలతో గ్రామాల్లో వేడెక్కిన రాజకీయ వాతావరణం
- నవంబర్ 15 నుంచి 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- నవంబర్ 18న నామినేషన్ల పరిశీలన
- నవంబర్ 19, 20 తేదీల్లో అప్పీళ్లకు అవకాశం
- నవంబర్ 21న నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు
- అదే రోజు బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన
- నవంబర్ 26న పోలింగ్.. అదే రోజు ఓట్ల లెక్కింపు
- పోలింగ్ రద్దయిన కేంద్రాల్లో నవంబర్ 27న రీపోలింగ్

-నవంబర్ 15 నుంచి 17 వరకు నామినేషన్ల స్వీకరణ



అమరావతి,**సత్యదీపిక ఉదయం**

ఏపీలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది. రాష్ట్రంలో తొలి విడత ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ప్రకటనతో పల్లెల్లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు నామినేషన్ల దాఖలుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల సంఘం ప్రకటించిన

- మిగతా 2లో పేజీలో



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

- ఫీజు బకాయిలు రూ.6,400 కోట్లు దాటాయి
- అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో క్లియర్ చేస్తామన్న హామీలు ఏమయ్యాయి
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



మొబైల్ రీఛార్జి ధరలు పెరగాల్సిందేనా?

- కూల్‌డ్రింక్, చిప్స్ కంటే చౌకగా రీఛార్జిలు
- టెలికాం టారిఫ్‌లు చాలా తక్కువగా ఉన్నాయన్న సునీల్ మిత్తల్
- నెలకు రూ.350 చెల్లించడం సమంజసమే
- రోజుకు రూ.10-12 మాత్రమే ఖర్చవుతుందని వ్యాఖ్య
- కాలింగ్‌కే పరిమితం కాని మొబైల్ సేవలు
- నెట్‌వర్క్ నిర్వహణ వ్యయాలు భారీగా పెరిగాయి
- టవర్లు, ఫైబర్ నెట్‌వర్క్ విస్తరణకు భారీ పెట్టుబడులు
- మౌలిక సదుపాయాల కోసం మరో రూ.1.5 లక్షల కోట్లు అవసరం
- ఎయిర్‌టెల్ ప్రస్తుత త్రైమాసిక ఆదాయం రూ.271

సీఐఐ సదస్సుతో ఏపీకి 303 ప్రాజెక్టులు

'నేవిగేటింగ్ ద న్యూ వరల్డ్ ఆర్డర్' థీమ్‌తో ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్, థాట్ లీడర్‌షిప్ అంశాలపై రెండు రోజుల పాటు సదస్సు జరిగిందన్నారు.వివిధ దేశాల ప్రభుత్వ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, కేంద్ర మంత్రులు ఇందులో పాల్గొన్నారని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి పెట్టుబడులను తీసుకురావడం, ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేయడమే తమ సంకల్పమన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సుతో పాటు ఆరు సన్నాహక సమావేశాల ద్వారా పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు. చేనేత క్లస్టర్ల నుంచి ఏరోస్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్ వరకు వివిధ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని వివరించారు. కియా సంస్థ ఏడాదికి అదనంగా రెండు లక్షల కార్ల తయారీ కోసం రూ.18,878 కోట్ల పెట్టుబడికి ముందుకు వచ్చిందని, రిలయన్స్ సంస్థ రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలతో ఒప్పందం చేసుకుందని వెల్లడించారు. 2024 నుంచి వచ్చిన 714 పెట్టుబడి ప్రతిపాదనల్లో 522 ప్రతిపాదనలు వాస్తవ రూపం దాల్చుతున్నాయని తెలిపారు.

13 లైసెన్సుల ద్వారా ఐదు రోజుల్లోనే అనుమతులు:

పారిశ్రామిక అనుమతుల విషయంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని సీఎం తెలిపారు. నాలా చట్టాన్ని రద్దు చేశామని, కేవలం 13 లైసెన్సుల ద్వారా ఐదు రోజుల్లోనే అనుమతులు ఇచ్చే విధానాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ఆటోమేటిక్ అప్రూవల్స్, సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానాలను అమల్లోకి తెచ్చామని, ప్రతి ప్రాజెక్టుకు నిర్దేశిత గడువులోగా అనుమతులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ఎస్క్రో ఖాతా విధానాన్ని ప్రారంభించామని, పారిశ్రామిక సంస్కరణల్లో ఇది ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. పెట్టుబడులకు రక్షణ కల్పించేందుకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్టును కూడా అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ చట్టం దేశవ్యాప్తంగా అమలైతే పెద్దఎత్తున పెట్టుబడుల ప్రవాహం వస్తుందని అభిప్రాయపడ్డారు. పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు వాటిని సంరక్షించడం, కార్యరూపంలోకి తీసుకురావడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు.

ఏఐ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కొత్త లక్ష్యాలు:

గతంలో ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకుని తెలుగువారిని ప్రపంచస్థాయి నిపుణులుగా నిలిపామని, ఇప్పుడు 'పన్ ఫ్యామిలీ వన్ ఏఐ' విధానం ద్వారా నైపుణ్యం కలిగిన వారిని తయారు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రతి ఇంటిపైనా సౌర ఫలకాలను ఏర్పాటు చేసి అధిక విద్యుత్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం ఉండగా, ఆంధ్రప్రదేశ్ ఒక్కటే 160 గిగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుందని తెలిపారు. కేంద్రం సహకరిస్తే ఈ లక్ష్యాన్ని మించి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు.



మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు డ్వాక్రా మహిళలకు చేయూత అందిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రాజెక్టును పూర్తి చేసుకున్నామని, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ, సౌత్ కోస్టల్ రైల్వే జోన్ వంటి ప్రాజెక్టులు కూడా సాకారమయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలను పెంచేందుకు పీ4 కార్యక్రమాన్ని చేపట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇప్పటికే లక్ష మంది మార్గదర్శులు 11 లక్షల కుటుంబాలను దత్తత తీసుకుని వారికి మద్దతుగా నిలిచారని వెల్లడించారు. కేవలం డబ్బు మాత్రమే జీవన ప్రమాణాలను పెంచలేదని, వారికి అందించే చేయూత, సాధికారతతోనే మెరుగైన జీవితం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమాజంలోని ఉన్నతస్థాయి వర్గాలు పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలనే సంకల్పంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

మొబైల్ రీఛార్జి ధరలు పెరగాల్సిందేనా?

ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిత్తల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం భారత్‌లో టెలికాం టారిఫ్‌లు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. అంతేకాక కూల్‌డ్రింక్, చిప్స్ ప్యాకెట్ కంటే మొబైల్ రీఛార్జి ధరలే తక్కువ ఉన్నాయని మిత్తల్ అభిప్రాయపడ్డారు. వినియోగదారుల సగటున నెలకు సుమారు రూ.350 వరకు చెల్లించడం సముచితంగా ఉంటుందని ఆయన తెలిపారు. భారతీ ఎంటర్‌ప్రైజెస్ అర్ధ శతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

మొబైల్ కనెక్షన్ ద్వారా ఒకప్పటిలా వినియోగదార్లు కేవలం కాలింగ్ మాత్రమే చేయడం లేదని, బ్యాంకింగ్, యూపీఐ చెల్లింపులు, విద్య, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు వంటివి వినియోగిస్తున్నారని సునీల్ మిత్తల్ అన్నారు. ఈ సేవలకుగానూ టెలికాం వినియోగదారులు చెల్లిస్తున్న మొత్తం చాలా తక్కువేనని ఆయన అభిప్రాయపడ్డారు. టెలికాం టారిఫ్ సగటున నెలకు రూ.350 ఉంటే సమంజసంగా ఉంటుందని, ఆ లెక్కన రోజుకయ్యే ఖర్చు రూ.10-12 మాత్రమేనని మిత్తల్ పేర్కొన్నారు.

నెట్‌వర్క్ నిర్వహణ వ్యయం, ఉద్యోగుల జీతాలు, విద్యుత్ ఛార్జీల రూపంలో ఖర్చులు భారీగా పెరిగాయని మిత్తల్ వెల్లడించారు. మరోవైపు చైనాలో 10 లక్షలకు పైగా మొబైల్ టవర్లు ఉండగా.. భారత్‌లో 3.5 లక్షలు మాత్రమేనన్నారు. ప్రస్తుతం ఉన్న టవర్ మౌలిక సదుపాయాలను కనీసం రెట్టింపు చేయాలి. ఫైబర్ కనెక్టివిటీ, బ్రాడ్‌బ్యాండ్ కేబుల్ నెట్‌వర్క్‌లను విస్తరించడానికి కూడా గణనీయమైన ఖర్చు అవుతుంది. అందుకోసం మరో రూ.1.5 లక్షల కోట్లు అవసరం పడుతుందని చెప్పారు.టెలికాం యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయం రూ.300 ఉండాలని గతంలో సునీల్ మిత్తల్ పలుమార్లు ప్రస్తావించారు. తాజాగా ఆ మొత్తం రూ.350కి చేరితే సమంజసంగా ఉంటుందని పేర్కొన్నారు. త్వరలోనే టెలికాం ఛార్జీల పెంపు ఉంటుందని భావిస్తున్న వేళ.. ఆయన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. అయితే, టారిఫ్ ధరల పెంపు ఎప్పుడు అని ప్రశ్నించగా.. తనకు తెలియదంటూ సమాధానం దాటవేశారు.

పంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలి

రాప్తాడు బాలిక గోపికకు వైయస్ఆర్‌సీపీ అండపంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలిరైతుల గోడు పట్టని కూటమి ప్రభుత్వంరాష్ట్ర ప్రచార విభాగాన్ని మరింత బలోపేతం చేస్తాంవిద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా?గెలుపోటములకు అతీతంగా.. మన ఐక్యతే మన బలంకూటమి పాలనలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థ.. ప్రచార ఆర్భాటంతో ప్రజలకు వంచనవిద్యార్థుల బలవన్మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యతపంచాయతీ ఎన్నికల్లోనైనా అక్రమాలకు తావివ్వొద్దురాప్తాడు బాలిక గోపికకు వైయస్ఆర్‌సీపీ



అండపంచాయతీ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలిరైతుల గోడు పట్టని కూటమి ప్రభుత్వంరాష్ట్ర ప్రచార విభాగాన్ని మరింత బలోపేతం చేస్తాంవిద్యార్థుల ప్రాణాలతో చెలగాటమా?గెలుపోటములకు అతీతంగా.. మన ఐక్యతే మన బలంకూటమి పాలనలో భ్రష్టు పట్టిన విద్యా వ్యవస్థ.. ప్రచార ఆర్భాటంతో ప్రజలకు వంచనవిద్యార్థుల బలవన్మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యతపంచాయతీ ఎన్నికల్లోనైనా అక్రమాలకు తావివ్వొద్దు

ఇరాన్‌పై మళ్లీ దాడులకు
నెతన్యాహు ఒత్తిడి!



ఇరాన్‌పై మరోసారి దాడులు చేసేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందా? అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఒత్తిడి పెంచుతోందా? తాజాగా చోటుచేసుకున్న పరిణామాలు ఈ అనుమానాలకు తావిస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అత్యంత సన్నిహితుడైన మొసాద్ చీఫ్ రోమన్ గోఫ్‌మన్ ప్రస్తుతం వాషింగ్టన్‌లో పర్యటిస్తున్నారు. ఇరాన్ యుద్ధానికి సంబంధించి ట్రంప్ ప్రభుత్వంలోని ఉన్నతాధికారులతో ఆయన చర్చలు జరుపుతున్నారు. అమెరికా నిఘా సంస్థ సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్‌తోనూ ఆయన సమావేశమైనట్లు పలు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఆక్సియోస్ మీడియా సంస్థ వెల్లడించింది. గోఫ్‌మన్ తర్వాత మియామీ వెళ్లి వైట్‌హౌస్ ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్‌తోనూ భేటీ కానున్నారని తెలిపింది. ఇరాన్‌పై మళ్లీ సైనిక చర్యలు చేపట్టాలని ట్రంప్‌ను నెతన్యాహు కోరుతున్న నేపథ్యంలో ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు ఇజ్రాయెల్‌లో రాజకీయ అనిశ్చితి నెలకొంది. గత నెల 27న జరిగిన ఎన్నికల తర్వాత నెతన్యాహు సంకీర్ణ కూటమి పార్లమెంటులో మెజారిటీ కోల్పోయిన విషయం తెలిసిందే.ఇరాన్‌పై మళ్లీ దాడులు ప్రారంభించాలని ట్రంప్‌ను నెతన్యాహు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇరాన్‌తో చర్చలకు మరికొంత సమయం ఇవ్వాలని ట్రంప్ భావిస్తున్నారు. ఈనెల 5న ఇరాన్ యుద్ధ పరిణామాలపై ఇరువురు నేతలు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా నెతన్యాహు మళ్లీ సైనిక చర్యలకు మొగ్గు చూపగా.. దౌత్యపరమైన ప్రయత్నాలను కొనసాగించడమే మంచిదని ట్రంప్ అభిప్రాయపడ్డారని ఇజ్రాయెల్ మీడియా సంస్థ ఎన్12 వెల్లడించింది. ఇరాన్‌పై మరోసారి దాడులు చేయడం లేదా చర్చల ద్వారా ఒక ఒప్పందానికి రావడం లేదా నౌకలను దిగ్బంధించి ఆర్థిక ఆంక్షలను కొనసాగించడం వంటి చర్యలు చేపట్టేందుకు ట్రంప్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌పై మళ్లీ దాడులకు ట్రంప్ విముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

ప్రభుత్వ సహాయక, పునరుద్ధరణ చర్యలు అభినందనీయం

సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ మురసు తుపాను సమయంలో రాష్ట్ర ప్రభుత్వం, వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టిన సహాయక, పునరుద్ధరణ చర్యలను అభినందించారు. తుపాను సమయంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు ఎంతో శ్రమించి సహాయక చర్యలు చేపట్టాయని, ఆస్తి నష్టాన్ని తగ్గించడంతో పాటు ప్రాణనష్టాన్ని నివారించేందుకు తీవ్రంగా కృషి చేశాయని ప్రశంసించారు. విపత్తు సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది చూపిన అంకితభావం అభినందనీయమన్నారు. తుపాను ప్రభావం అనంతరం కేవలం రెండు రోజుల్లోనే విద్యుత్ సరఫరా, మొబైల్ కనెక్టివిటీ, రహదారి కనెక్టివిటీని పునరుద్ధరించడం అభినందనీయమన్నారు. దీనివల్ల ప్రజల సాధారణ జీవనంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు త్వరగా పునఃప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.ప్రకృతి వైపరీత్యాలు, సంక్షోభ సమయాల్లో వివిధ రాష్ట్రాలు పరస్పరం సహకరించుకుంటూ ఒకరికొకరు అండగా నిలవడం భారతదేశంలోని సహకార సమాఖ్య విధానానికి నిదర్శనమని పేర్కొన్నారు. విపత్తుల సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయడం ఎంతో ముఖ్యమన్నారు.

అర్నబ్ తుపానుకు సంబంధించిన సహాయక చర్యలు కొనసాగుతున్న సమయంలోనే గంటకు 120 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులతో మురసు తీవ్ర తుపాను రాష్ట్రంపై ప్రభావం చూపిందని ప్రఖర్ జైన్ కేంద్ర బృందానికి వివరించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ నిరంతర పర్యవేక్షణ ద్వారా తుపాను తీరం దాటే ప్రాంతం, సమయాన్ని ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంతో పాటు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని వివరించారు. వరుసగా విపత్తులు ఎదురైనప్పటికీ ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రజలకు వేగంగా సహాయక చర్యలు అందించిందని పేర్కొన్నారు.మన మిత్ర' వాట్సాప్ సేవలు, విపత్తుల నిర్వహణ సంస్థ టోల్‌ఫ్రీ నంబర్ల ద్వారా అందిన ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు సహాయం అందించినట్లు తెలిపారు. తుపాను సమయంలో రహదారులపై పడిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలను యుద్ధప్రాతిపదికన తొలగించి రాకపోకలను వేగంగా పునరుద్ధరించినట్లు వివరించారు.మురసు తుపాను కారణంగా ప్రకాశం, బాపట్ల, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని ప్రఖర్ జైన్ తెలిపారు. మొత్తం 106 మండలాలు, 315 గ్రామాలు, 746 గ్రామాలు/పట్టణ స్థానిక సంస్థల పరిధిలో ప్రజలు ప్రభావితమైనట్లు వివరించారు.

ఈ తుపాను కారణంగా మొత్తం 1,93,769 మంది ప్రభావితం కాగా, ప్రభుత్వం 536 పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసి 31,080 మందికి సురక్షిత ఆశ్రయం కల్పించిందన్నారు. మంది గర్భిణులను ఆసుపత్రులకు తరలించడంతో పాటు 253 వైద్య శిబిరాలను నిర్వహించినట్లు తెలిపారు. మత్స్యకారులకు చెందిన 12,967 ఫిషింగ్ బోట్లు సముద్రంలోకి వెళ్లకుండా ఒడ్డునే ఉండేలా చర్యలు తీసుకున్నామని, 8 జిల్లాల్లో 13 ఎన్‌డీఆర్ఎఫ్, 11 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయని వివరించారు.

తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్

షెడ్యూల్ ప్రకారం తొలి విడత ఎన్నికల ప్రక్రియ నవంబర్ 15న నామినేషన్ల స్వీకరణతో ప్రారంభం కానుంది. అభ్యర్థులు నవంబర్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తమ నామినేషన్ పత్రాలను సమర్పించవచ్చు. దాఖలైన నామినేషన్లను నవంబర్ 18న అధికారులు పరిశీలిస్తారు. తిరస్కరణకు గురైన నామినేషన్లపై అప్పీల్ చేసుకునేందుకు నవంబర్ 19, 20 తేదీల్లో అవకాశం కల్పించారు. నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 21ని తుది గడువుగా నిర్ణయించారు. అదే రోజు సాయంత్రం పోటీలో నిలిచే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. తొలి విడత పోలింగ్‌ను నవంబర్ 26న నిర్వహిస్తారు

. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. ఏవైనా కారణాలతో పోలింగ్ రద్దయిన కేంద్రాల్లో నవంబర్ 27న రీపోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

అమరావతి,ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో ఈ పథకం నిర్వీర్యమైపోయిందని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు.

వైఎస్సార్ హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేదవాడి చదువుకు పండుగలా ఉండేదని గుర్తుచేశారు. నేడు చంద్రబాబు పాలనలో అదే పథకం వేల కోట్ల బకాయిలతో చదువంటేనే దండుగగా మారిపోయిందని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఈ పథకం బకాయిలు రూ.6,400 కోట్లు దాటిపోయాయని, అందులో గత మూడేళ్లలోనే రూ.6,000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయని ఆమె తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం విస్మరించిందని షర్మిల దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అన్ని బకాయిలు క్లియర్ చేస్తామని, నేరుగా కాలేజీల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ఆమె నిలదీశారు. ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, దీంతో ఉన్నత చదువులు, ఉద్యోగ అవకాశాలు దక్కక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని భారీ ప్రచారాలు చేసుకుంటూ, మరోవైపు పేద విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పెంచుకుంటూ పోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గన్నవరం ఎయిర్‌పోర్టులో
మాజీ మంత్రి తలసానికి ఘన స్వాగతం

అమరావతి : సదర్ వేడుకల్లో పాల్గొనేందుకు ఏపీలోని గన్నవరానికి వచ్చిన మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు ఘన స్వాగతం లభించింది. శుక్రవారం మంగళగిరి లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సదర్ వేడుకలలో పాల్గొనేందుకు గన్నవరం ఎయిర్ పోర్ట్ కు రాగా యాదవ సంఘాల నాయకులు, తలసాని అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.ఈ సందర్భంగా శాలువాలు, పూలమాలలతో తలసాని శ్రీనివాస్ యాదవ్ కు స్వాగతం పలికారు

విద్యార్థుల హాస్టళ్ల మూసివేతపై
శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం

మహబూబ్ నగర్ : హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమాన్ని బలహీనపరి చేందుకు అప్పటి ప్రభుత్వం హాస్టళ్లలో నీరు, విద్యుత్ సరఫరా నిలిపివేసి విద్యార్థులను బయటకు పంపించే కుట్ర మాదిరిగానే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తరహా చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీకి సంబంధించిన ఈ-1, ఈ-2, డీ వసతి గృహాల్లో నీరు, విద్యుత్ సరఫరా నిలిపివేయడం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తూ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను బలవంతంగా ఇంటికి పంపించడం సరికాదని సూచించారు. అశోక్‌నగర్‌కు వచ్చిన రాహుల్ గాంధీ ఆరు నెలల్లో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం నియామక పత్రాలు అందించి తామే ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటుందని విమర్శించారు.ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా హాస్టళ్లలో నీరు, కరెంటు నిలిపివేసి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం తగదని, అవసరమైతే ప్రైవేట్ భవనాలు అద్దెకు తీసుకుని వసతి గృహాలు నిర్వహించాలని సూచించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో హాస్టళ్లు మూసివేస్తే ఫంక్షన్ హాళ్లలో విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేశామని, ఇప్పుడు కూడా అవసరమైతే విద్యార్థుల సమస్యలను తెలుసుకుని ప్రత్యామ్నాయ వసతి ఏర్పాట్లపై ఆలోచిస్తామని వెల్లడించారు

ఉద్యోగ నియామక ప్రకటనలు వచ్చేంతవరకు విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో హాస్టళ్లు కొనసాగించాలి. స్టడీ సెంటర్లు నిర్వహించాలి. హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, బీఆర్ఎస్వి నాయకులు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రెండు శాతం ఓట్ల పార్టీకి చైర్‌పర్సన్ పీఠమా?

పార్వతీపురం మన్యం: సాలూరు మున్సిపల్ ఎన్నికల వేడి చల్లారినా.. కూటమిలో రాజకీయ సెగలు మాత్రం తగ్గడం లేదు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం, జనసేన నాయకుల మధ్య రాజుకున్న విభేదాలు ఇప్పుడు మరోసారి బహిరంగ యుద్ధానికి దారితీస్తున్నాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠాన్ని జనసేన దక్కించుకున్నప్పటికీ.. ఆ విజయానికి ముందు జరిగిన రాజకీయ పరిణామాలు మాత్రం ఇంకా ఆ పార్టీ నేతలను వెంటాడుతున్నాయి. తాజాగా చైర్‌పర్సన్‌గా ఎన్నికైన గొర్లె విజయకుమారితో పాటు జనసేన నాయకులు మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలు సాలూరు రాజకీయాల్లో మరోసారి కలకలం రేపుతున్నాయి.

కూటమి ధర్మానికి తూట్లు పొడిచారా?

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ధర్మాన్ని మంత్రి సంధ్యారాణి విస్మరించారని జనసేన నేతలు ఆరోపిస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థులను బరిలోకి దింపి వారికి మద్దతు పలికారని, తద్వారా జనసేన అభ్యర్థుల విజయావకాశాలను దెబ్బతీసేందుకు ప్రయత్నించరని మండిపడుతున్నారు. స్వతంత్ర అభ్యర్థులందరికీ ఒకే విధంగా బీరువా గుర్తు వచ్చేలా చేయ డం వెనుక కూడా అనుమానాలున్నాయని చెబుతున్నారు. ఎన్నికల ప్రచారంలో మంత్రి ఒక్కసారి కూడా జనసేన అభ్యర్థుల తరఫున ప్రచారం చేయలేదని విమర్శిస్తున్నారు. ఈ ఆరోపణలను జనసేన తరఫున మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన గొర్లె విజయకుమారి, ఆ పార్టీ నాయకులు గొర్లె తిరుపతినాయుడు, జరజాపు సూరిబాబు బహిరంగంగా వెల్లడించడం రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. మంత్రి తీరుపై కూటమి పెద్దలకు ఫిర్యాదు చేస్తామ ని వారు స్పష్టం చేస్తున్నారు.

రెండు శాతం ఓట్ల పార్టీకి చైర్‌పర్సన్ పీఠమా?

ఈ వివాదానికి ఎన్నికలకు ముందే బీజం పడింది. సాలూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానం పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించడంపై మంత్రి సంధ్యారాణి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. రెండు శాతం ఓటు బ్యాంకు ఉన్న జనసేనకు చైర్‌పర్సన్ టికెట్ కేటాయించడ మేంటంటూ ఆమె బహిరంగంగా వ్యాఖ్యానించిన ట్లు జనసేన నాయకులు గుర్తుచేస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై అప్పట్లోనే ఆ పార్టీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోవైపు, వైఎస్సార్‌సీపీ నుంచి జనసేనలోకి వచ్చిన వారికి టికెట్లు కేటాయించడంపైనా



మంత్రి అసహనం వ్యక్తం చేసినట్లు రాజకీయ వర్గా ల్లో చర్చ సాగింది. జనసేనకు అధికారికంగా బీఫా రాలు అందించినప్పటికీ, గతంలో హామీ ఇచ్చిన కొందరిని స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దింపేందుకు ప్రోత్సహించారనే ఆరోపణ లు కూడా వినిపించాయి. వీటన్నింటినీ ప్రస్తావిస్తు న్న జనసేన నేతలు.. ఎన్నికల్లోనూ తమ పార్టీ అభ్యర్థులఓటమికిప్రయత్నాలుజరిగాయని ఆరోపిస్తున్నారు.

ఎల్‌నినో ప్రభావం..
రబీ పంటలపై జిల్లా కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశాలు



హైదరాబాద్, నవంబర్13: ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని.. ఈ నేపథ్యంలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపికలో రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జాజు ఆదేశించారు. రాష్ట్రంలో ఏర్పడిన వాతావరణ పరిస్థితులపై శుక్రవారం జిల్లా కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రబీ పంటల సాగు కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారికి స్పష్టం చేశారు. అందుకోసం జిల్లాల వారీగా పకడ్బందీగా రబీ సాగు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.నీటి లభ్యత ఆధారంగా పంటల సాగుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎస్ సంజయ్ జాజు తెలిపారు. అలాగే రబీకి అవసరమైన విత్తనాలను ముందుగానే సిద్ధం చేయాలని అన్నారు. కూరగాయలు, పప్పు ధాన్యాల సాగును ప్రోత్సహించాలని వివరించారు. బిందు సేద్యం, సూక్ష్మ సేద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూసేకరణ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని వారికి సీఎస్ సంజయ్ జాజు స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను తరచూ తనిఖీ చేయాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులు వేగవంతం చేయాలని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని వారిని కోరారు. ప్రభుత్వ ప్రాధాన్యతల అమలుపై నిరంతర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ సంజయ్ జాజు సూచించారు.

విభజన గాయాలతో ఇబ్బందులు పడినా అభివృద్ధిలో దూసుకుపోతున్న ఏపీ: ఉప రాష్ట్రపతి



విశాఖపట్నం, నవంబర్13: విభజన గాయాలతో ఇబ్బందులు పడినా ఇప్పుడు అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దూసుకుపోతోందని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తెలిపారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకూ రూ. 22 లక్షల కోట్ల పెట్టుబడిని ఏపీ ఆకర్షించటం చిన్న విషయం కాదని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా స్వర్ణాంధ్ర సాధన వైపు ఏపీ నడుస్తోందని చెప్పారు. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న 31వ వార్షిక సీఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు కార్యక్రమానికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తోపాటు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. రెండు రోజులు జరిగిన పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలతో పాటు మేథోమథనం కూడా ఈ సదస్సులో జరిగిందని అన్నారు. వచ్చే ఏడాది నిర్వహించే సదస్సుకు కూడా పారిశ్రామిక వేత్తలను ఇప్పుడే సీఎం చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకూ వేర్వేరు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయని సీపీ రాధాకృష్ణన్ వివరించారు. నౌకాశ్రయాలు, ఎయిర్‌పోర్టులు, ఎలక్ట్రానిక్స్, స్పేస్, డిఫెన్స్, టూరిజం తదితర రంగాల్లో ఏపీ పెట్టుబడుల్ని ఆకట్టుకుంటోందని తెలిపారు. ప్రతీ సంక్షోభ సమయం అంతే స్థాయిలో అవకాశాలను కూడా తీసుకువస్తుందని చెప్పారు. ఈ సమయంలో భారత్‌తో పాటు ఆంధ్రప్రదేశ్ కూడా అవకాశాలను అందిపుచ్చుకుంటోందని అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో వికసిత్ భారత్ లక్ష్యాలను దేశం అందుకునేందుకు ముందుకు వెళ్తోందని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ స్పష్టం చేశారు. గ్రోత్ ఇంజన్లుగా వేర్వేరు రంగాలు అభివృద్ధి పథంలో వెళ్తున్నాయని తెలిపారు. సమీప భవిష్యత్తులో టెక్నాలజీ రంగమే ఓ డ్రైవింగ్ ఫోర్సుగా నిలుస్తుందనటంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఏఐ లాంటి ఆధునాతన టెక్నాలజీని పాలన, పౌరసేవల కోసం వినియోగించటం అభినందనీయమని పేర్కొన్నారు.డిజిటల్ పబ్లిక్ ఇన్ ఫ్రా తయారు చేయటం ఓ కీలకమైన అంశంగా మారుతుందని సీపీ రాధాకృష్ణన్ చెప్పారు. మన తయారీ రంగంతో పాటు దేశీయ పరిశ్రమలు అంతర్జాతీయ పోటీని తట్టుకునేలా సిద్ధం కావాలని ఆకాంక్షించారు. దేశం ఓ బలమైన ఆర్థిక శక్తిగా ఎదగడానికి అవసరమైన రంగాలపై మనమంతా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

మోత్కూరులో తీన్మార్ మల్లన్న కారును ఢీకొట్టిన లారీ.. తప్పిన ప్రాణాపాయం



అదే లారీ మరో కారును కూడా ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న భార్యాభర్తలు గాయపడ్డారు. వారితో పాటు ఉన్న చిన్నారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన నేపథ్యంలో మోత్కూరు నుంచి తిరుమలగిరి వరకు కొనసాగించాల్సిన బీసీ రాజ్యాధికార పాదయాత్రను టీఆర్వీ నాయకత్వం తాత్కాలికంగా వాయిదా వేసింది. ఈ ప్రమాదం సాధారణ రోడ్డు ప్రమాదమేనా? దీని వెనుక ఏదైనా కుట్ర కోణం ఉందా? అనే అనుమానాలను టీఆర్వీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ప్రమాదానికి గల కారణాలు, కుట్ర ఆరోపణల్లో వాస్తవాలపై పోలీసుల విచారణలో స్పష్టత రావాల్సి ఉంది.

పట్టణ పరిశుభ్రతే లక్ష్యంగా ఎమ్మెల్యే బొమ్మిడి నారాయణ నాయకర్
నరసాపురం నవంబర్



13 సత్య దీపిక ఉదయం విలేకరి.

16వ వార్డులో పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పట్టణ పరిశుభ్రతే లక్ష్యంగా నరసాపురం మున్సిపాలిటీ 16వ వార్డులో కౌన్సిలర్ కొల్లాటి ఆదినారాయణఆధ్వర్యంలో కొనసాగుతున్న చెత్త తొలగింపు మరియు ప్రత్యేక పారిశుద్ధ్య పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ శుక్రవారం స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా వార్డులో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును సమీక్షించిన ఎమ్మెల్యే బొమ్మిడి నారాయణ నాయకర్ ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ వార్డులో ఎక్కడా చెత్త నిల్వలు లేకుండా సత్వరమే తరలించాలని, డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని మున్సిపల్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా సీనియర్ కౌన్సిలర్ తిరుమాని శశిదేవికి అవకాశం ఇవ్వాలి: పట్టణ ప్రజల విజ్ఞప్తి



నర్సాపురం నవంబర్ 13 సత్య దీపిక ఉదయం విలేకరి.నరసాపురం పట్టణం లో అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు తిరుమాని శశిదేవి కి నరసాపురం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పదవిని కేటాయించాలని పట్టణ ప్రజలు మరియు పార్టీ శ్రేణులు కోరుతున్నారు.తెలుగుదేశం పార్టీ బలోపేతానికి మొదటి నుండి అంకితభావంతో పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే తిరుమాని శశిదేవి కి ఈ పదవి ఇస్తే పట్టణ పరిపాలన మరింత సమర్థవంతంగా సాగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశంతో అధిష్టానం ఆమె సేవలను గుర్తించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా ఐదవ వార్డ్ కౌన్సిలర్ తిరుమాని శశిదేవి మాట్లాడుతూ:"పార్టీ అధిష్టానం మరియు ప్రజల ఆశీస్సులతో నాకు నరసాపురం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగిస్తే, నరసాపురం పట్టణ సమగ్ర అభివృద్ధికి నిరంతరం పాటుపడతాను. వార్డులలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మరియు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తాను."
అని ఆమె పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన సీనియర్ నాయకురాలిగా ఆమెకు సముచిత స్థానం కల్పించాలని స్థానిక నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు



నర్సాపురం నవంబర్ 13 సత్య దీపిక ఉదయం విలేకరి.సురక్షిత బాల్యం –బాలల రక్షణ ఉద్యమం " అనే నల్సా పథకం అమలు చేయు టలో భాగంగా ఈ రోజు స్థానిక చిన మామిడిపల్లి వార్డు లో ఉన్న మున్సిపల్ హై స్కూల్ నందు నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు స్కూల్ ప్రధానోపాధ్యా యురాలు బి. సూర్య కుమారి అధ్యక్షత వహించగా లీగల్ సర్వీసెస్ సభ్యులు చాలా దానయ్య నాయుడు, ప్యానెల్ లాయర్లు రంపా పుల్లాజీ, బి. ప్రగతి పాల్గొని గుడ్ టచ్ బాడ్ టచ్, లైంగిక నేరాల నుంచి చిన్నారులకు రక్షణ కల్పించే భారతీయ చట్టం (పోక్సో చట్టం 2012, సోషల్ మీడియా ప్రభావం బాలలు మానసిక వత్తిడికి గురవుతారని, తెలియకుండానే సైబర్ నేరాలకు గురవుతారని, చదువు పట్ల ఆశక్తి కలిగివుండాలని, తల్లిదండ్రులకు, విద్యా భోధకులకు గౌరవం తెచ్చే విధంగా విద్యార్థుల ప్రవర్తన ఉండాలన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాట్లు తెలిస్తే వాటికి ఖండించాలన్నారు.తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని, ఎవరి వాల్లనైనా ఇబ్బంది కలిగితే ముందుగా తల్లిదండ్రులకు గాని, టీచర్స్ గాని వెంటనే విషయం చెప్పాలన్నారు. ప్రత్యేక హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్లు చైల్డ్ మ్యారేజ్ పిర్యాదు 1098కి నల్సా హెల్ప్‌లైన్ 15100 కి సైబర్ క్రైమ్ 1930 కి ఫోన్ ద్వారా పిర్యాదు చేయాలని మరియు మూడు సురక్షిత నియమాలైన " కాదు అని చెప్పు, దూరంగా కదులు, ఎవరికైనా చెప్పు " వాటి పై అవగాహనా కల్పించ్చారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాళ్లంటీర్ లు ఎమ్. విజయ కుమార్, డి. వరలక్ష్మి, ఎన్. ప్రతిభ రాజీ ఉపాధ్యాయులు, విద్యారలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో రైతులకు అన్యాయం.. ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్ ప్రతినిధి : రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కోరారు. బహిరంగ మార్కెట్‌లో క్వింటాల్ ధాన్యానికి రూ.3,100 వరకు ధర లభిస్తుంటే, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రూ.2,900 మాత్రమే చెల్లిస్తే రైతులు అక్కడికి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యాపారులు ఎక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తుంటే ప్రభుత్వ కేంద్రాలకు రైతులు రావడం సహజంగానే తగ్గుతుందని, బహిరంగ మార్కెట్ ధరకు సమానంగా ప్రభుత్వం కొనుగోలు ధర కల్పిస్తేనే రైతులు ప్రభుత్వ కేంద్రాల వైపు మొగ్గు చూపుతారని స్పష్టం చేశారు. సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.

వెంట్రుకవాసిలో తప్పిన మృత్యువు..

100 అడుగుల క్రేన్ కూలిన వేళ ఏం జరిగిందో చెప్పిన కాజల్ అగర్వాల్!



దాదాపు రెండు దశాబ్దాలుగా దక్షిణాది, ఉత్తరాది ప్రేక్షకులను తన అందం, అభినయంతో అలరిస్తున్న స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ, ఇప్పటికీ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంటున్న 'రామాయణ' చిత్రంలో రావణుడి భార్య మండోదరి పాత్రలో కనిపించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన జీవితంలో ఎదురైన అత్యంత భయానక సంఘటనను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. సుమారు ఆరేళ్ల క్రితం జరిగిన క్రేన్ ప్రమాదంలో తాను తృటిలో ప్రాణాలతో బయటపడిన విషయాన్ని వెల్లడించారు. 2020లో ప్రముఖ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న 'ఇండియన్ 2' సినిమా షూటింగ్ సమయంలో జరిగిన ఘోర ప్రమాదం అప్పట్లో చిత్ర పరిశ్రమను తీవ్ర దిగ్ధ్రాంతికి గురిచేసింది. చెన్నైలోని ఈవీపీ ఫిల్మ్ సిటీలో చిత్రీకరణ జరుగుతుండగా భారీ క్రేన్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో ముగ్గురు సిబ్బంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఆ సమయంలో సెట్‌లోనే ఉన్న కాజల్ అగర్వాల్ కూడా తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. తాజా ఇంటర్వ్యూలో ఆ ఘటనను గుర్తుచేసుకున్న కాజల్.. తన జీవితంలో అదొక ఎప్పటికీ మర్చిపోలేని పీడకల అని పేర్కొన్నారు. ఆరోజు సినిమాలో ఓ కీలకమైన యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారని, తాను 80 ఏళ్ల వృద్ధురాలి పాత్ర కోసం ప్రత్యేక ప్రోస్థెటిక్ మేకప్ వేసుకున్నానని తెలిపారు. షూటింగ్ సెట్‌లోని మానిటర్ వద్ద కూర్చుని ఉండగా ఒక్కసారిగా భారీ శబ్దం, ఆర్తనాదాలు వినిపించాయని చెప్పారు. ఏం జరిగిందో అర్థం చేసుకునేలోపే సుమారు 100 అడుగుల ఎత్తున్న భారీ క్రేన్ కుప్పకూలిందని కాజల్ గుర్తుచేసుకున్నారు.

సినిమా న్యూస్

'తుంబాడ్' స్టైల్ మేకింగ్ ఆర్ట్‌వర్క్‌తో దడ పుట్టిస్తోంది!



అక్కడ ఒంటరిగా ఒక ఇల్లు.. ఆ ఇంటి చుట్టూ తోట. ఆ తోట ఇంటి వైపే చూస్తుంది. ఆ ఇంట్లో మనుషులు ఏం చేస్తున్నా ఇది గమనిస్తుంది.. ఆ తర్వాత వెన్నులో ఒణుకుపుట్టే సన్నివేశాలు ఒకటొకటిగా దర్శనమిస్తాయి. ఆ తోటలో చాలా రహస్యాలున్నాయి.. భయపెట్టే ఆత్మలు ఉన్నాయి.. అవి అక్కడే ఎందుకు ఉన్నాయి? ఎవరిని ఏం చేయబోతున్నాయి? ఇవన్నీ తెలియాలంటే జాకీ ష్రాఫ్ నటించిన ఈ హారర్ థ్రిల్లర్ సినిమా చూడాల్సిందే. తాజాగా రిలీజైన -కాళీ ఖేతీ- ట్రైలర్ ఆద్యంతం గగుర్పాటుకు గురి చేస్తోంది. ఆస్కార్ విన్నింగ్ సినిమాలా అద్భుతమైన లైటింగ్ స్కీమ్.. గుండె దడ పుట్టించే రీరికార్డింగ్ తో విజువల్స్ కేక పుట్టిస్తున్నాయి. ఒక హారర్ సినిమాకి లైటింగ్, ఆర్ట్ వర్క్, సినిమాటోగ్రఫీ, నేపథ్య సంగీతం ఎంత ముఖ్యమో.. అవన్నీ సరిగ్గా సెట్టయితే ఎలా ఉంటుందో ఈ ట్రైలర్ చెబుతోంది. ూశ్రీంశీ =ఝుస - షాకింగ్: 2 కోట్ల బడ్జెట్ సినిమాకి 63 కోట్ల శాటిలైట్ ధర? నవంబర్ 20న పీవీఆర్ ఐనాక్స్ ద్వారా థియేటర్లలో విడుదల కానున్న-కాళీ ఖేతీ- సైకలాజికల్ రూరల్ హారర్ డ్రామాతో ఆద్యంతం రక్తి కట్టించనుందని తాజా ట్రైలర్ చెబుతోంది. బ్లాక్‌కాన్వాస్ స్టూడియో బ్యానర్‌పై హారిస్ ఇంతియాజ్ ఖాన్ రచించి, దర్శకత్వం వహించిన ఈ చిత్రం సాధారణ హారర్ సినిమాలకు భిన్నంగా..

ఒక మారుమూల వ్యవసాయ గ్రామంలో నడుస్తుంది. శాపగ్రస్తమైన ఒక పొలం చుట్టూ తిరిగే భయానక రహస్యాలు ఏమిటన్నది తెరపైనే చూడాలి. కిరణ్ దేవ్‌హాన్స్ సినిమాటోగ్రఫీ, అలకానంద దాస్‌గుప్తా సంగీతం ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. ఈ సినిమాలో ఫ్యామిలీ పూర్వీకుల ఆత్మలు.. వాటి వెనక దాగి ఉన్న నిజాలు రక్తి కట్టిస్తాయి. అతీంద్రియ శక్తుల మధ్య చిక్కుకున్న తండ్రీకొడుకులుగా జాకీ ష్రాఫ్, శరద్ కేల్కర్ కనిపించనున్నారు.

టాలీవుడ్‌లో మరో వాయిదా.. రష్మిక 'మైసా' రిలీజ్ డేట్ మారనుందా?



టాలీవుడ్‌లో సినిమాల వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇప్పటికే పలు భారీ చిత్రాలు అనుకున్న తేదీలకు రాలేకపోతుండగా, తాజాగా ఆ జాబితాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న నటిస్తున్న లేడీ ఓరియెంటెడ్ యాక్షన్ మూవీ 'మైసా' కూడా చేరినట్లు ఫిలిం నగర్ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ చిత్రంలో రష్మిక తొలిసారిగా ఒక గిరిజన యువతిగా మైసా అనే ఛాలెంజింగ్ పాత్రలో కనిపించనున్నారు. తన జాతికి జరిగిన అన్యాయంపై పోరాడే ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా మార్షిల్ ఆర్ట్స్‌లో శిక్షణ కూడా తీసుకున్నారు. డూప్ లేకుండా రిస్కీ ఫైట్ సీక్వెన్స్‌లలో నటించినట్లు ఇటీవల విడుదలైన టీజర్ ద్వారా స్పష్టమైంది. రవీంద్ర పుల్లే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా రష్మిక కెరీర్‌లోనే బిగ్గెస్ట్ టర్నింగ్ పాయింట్‌గా మారుతుందని అభిమానులు ఆశిస్తున్నారు.

అయితే, ముందుగా ఈ సినిమాను నవంబర్ 27న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతో ఈ విడుదల తేదీ మారే అవకాశం ఉందని తెలుస్తోంది. నవంబర్ 27కి బదులుగా సరిగ్గా వారం రోజులు ఆలస్యంగా డిసెంబర్ 4న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్ర యూనిట్ యోచిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే దీనిపై సినిమా నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం వ్యక్తిగత కారణాల వల్ల విదేశీ టూర్‌లో ఉన్న రష్మిక, ఆ ప్రయాణం ముగిసిన వెంటనే సినిమా ప్రమోషన్లలో వేగం పెంచనున్నారు. రావు రమేష్, సముద్రఖని, గురు సోమసుందరం, ఈశ్వరీ రావు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు.

త్రిగుణ్ 'జంగా' గ్లింప్స్ విడుదల..

శ్రీమతి వనిత కిలారి సమర్పణలో ఆర్‌కె ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్‌పై రమ్య కిలారి, జయచంద్ర నాయుడు కిలారి నిర్మిస్తున్న సరికొత్త చిత్రం 'జంగా'. కెవిన్ గడ్డం (శ్రీహరి) దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను ప్రముఖ దర్శకులు రాంగోపాల్ వర్మ తాజాగా విడుదల చేశారు. త్రిగుణ్ కెరీర్‌లో ఇది సరికొత్త మైలురాయిగా నిలవనుందని ఈ గ్లింప్స్ చూస్తే స్పష్టమవుతోందిఈ చిత్రంలో త్రిగుణ్ సరసన నేహా పఠాన్ నటించగా, వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రావణ్, మధునందన్, గగన్ విహారి, చందు గౌడ, సమీర్, నాగ మహేష్, భూపాల్ రాజు, రఘు కారుమంచి, రచ్చ రవి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'కొన్ని లక్షల ఏండ్లు పట్టింది.. పశువు మనిషి అవ్వడానికి.. మళ్లీ పశువు అవుతానంటే నేను ఒప్పుకోను.. మనిషి పశువు అయితే.. మరణం వదం అయితాది' అంటూ త్రిగుణ్ చెప్పిన శక్తివంతమైన డైలాగ్స్ సినిమాపై అంచనాలను విపరీతంగా పెంచేస్తున్నాయి. రా అండ్ రస్టిక్ లుక్‌లో త్రిగుణ్ కనిపిస్తుండగా, మరోవైపు వరలక్ష్మీ శరత్ కుమార్ కూడా పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించి ఆకట్టుకుంటున్నారు.

17 ఏండ్ల తర్వాత టాలీవుడ్‌లోకి

కంగనా రనౌత్..

రవిబాబు దర్శకత్వంలో క్రేజీ హారర్



నటి కంగనా రనౌత్ ప్రధాన పాత్రలో టాలెంటెడ్ డైరెక్టర్ రవిబాబు దర్శకత్వంలో ఓ హారర్ సినిమా తెరకెక్కుతోంది. 'స్కేరీ పిక్చర్' (ూఝుతీఎ్రాఅష్‌బతీవ) పేరుతో రానున్న ఈ చిత్రాన్ని సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై డి. సురేష్ బాబు నిర్మిస్తుండగా, ప్రముఖ హీరో కమ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటి కీలక భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు.న్యూఢిల్లీలో జరిగిన 'హారర్‌కాన్ ఇండియా' వేదికగా రానా ఈ సినిమా వివరాలను వెల్లడించగా, తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కంగనా రనౌత్ చివరిసారిగా 2009లో ప్రభాస్ సరసన పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఏక్ నిరంజన్' చిత్రంలో నటించారు. సరిగ్గా 17 ఏళ్ల తర్వాత ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుండటంతో ఇది టాలీవుడ్‌లోకి ఆమె రీఎంట్రీగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఇది ప్రముఖ తెలుగు దర్శకుడు రవిబాబు తెరకెక్కిస్తున్న హిందీ చిత్రంగా తెలుస్తోంది.

ఈ సినిమా ద్వారా రవిబాబు కూడా బాలీవుడ్ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు.

విభిన్నమైన హారర్, థ్రిల్లర్ చిత్రాలు తీయడంలో ప్రత్యేక గుర్తింపు ఉన్న రవిబాబు దర్శకత్వంలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను 2027లో థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

రథానికి రక్షణ కల్పించలేని స్థితిలో
వెంకన్న ఆలయ అధికారులు!
పాలకమండలి కనీస బాధ్యతలు కూడా మరిచిపోయిందా?
మాజీ చైర్‌పర్సన్ దూడల విరీతదేవి తీవ్ర ఆగ్రహం?



అమలాపురం, నవంబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి): ఇటీవల సంభవించిన ఆర్నబ్ తుఫాను ధాటికి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి రథం షెడ్డు పైకప్పు రేకులు ఎగిరిపోయి, ఎదురుగా ఉన్న రహదారిపై పడిపోయాయి. ఈ ఘటన జరిగి 20 రోజులు గడుస్తున్నా ఆ రేకులను తొలగించి భద్రపరిచే దిశగా ఆలయ సిబ్బంది గానీ, సంబంధిత ఆలయ చైర్మన్ గానీ కనీస చర్యలు తీసుకోక పోవడంపై శోచ నియమని వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దూడల వీరితా దేవి మండి పడ్డారు. ఇప్పటికీ ఆ రేకులు పడిన చోటే పడి ఉండటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.

రథం ఉండే షెడ్డుకు కనీసం కొత్త రేకులు వేయించలేని పరిస్థితిలో దేవస్థానం ఉందా, లేక ఆలయ పాలకమండలి తన కనీస బాధ్యతలను కూడా నిర్వహించలేని స్థితిలో ఉందా అని ఆమె ప్రశ్నించారు. ఆర్నబ్ తుఫాను తర్వాత మురసు తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు సైతం పురాతన రథాన్ని అలాగే ఆరుబయట వదిలే యడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో చారిత్రక నేపథ్యం ఉన్న ఈ పురాతన రథాన్ని భద్రంగా సంరక్షిం చాల్సిన బాధ్యత ఆలయ అధికారులపై ఉందని, ఎండకు ఎండి వానకు తడిస్తే రథంలోని విలువైన కలప దెబ్బతిని భవిష్యత్తులో రథం పనికి రాకుండా పోయే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. ఇది కేవలం ఒక రథానికి సంబంధించిన అంశం మాత్రమే కాదని, భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి, ఆలయ చారిత్రక సంపదకు మరియు దేవస్థానం ఆస్తుల పరిరక్షణకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. కాకినాడ నుండి వారానికి ఒక్కరోజు మాత్రమే విధులకు హాజరయ్యే కార్య నిర్వహణాధికారి ఆలయ చైర్మన్ ఇప్పటికైనా నిద్రమత్తు వీడి తమ బాధ్యతలను గుర్తించాలని దూడల విరీతదేవి డిమాండ్ చేశారు. భక్తుల మనోభావాలను, వెంకన్న ఆస్తులను నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే రథం షెడ్డుకు మరమ్మతులు చేయించి, పురాతన రథాన్ని సురక్షితంగా భద్రపరచాలని ఆమె కోరారు.

కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక బస్సులు
ఏపీఎస్ఆర్టీసీ అమలాపురం డిపో మేనేజర్ ఐ.ప్రేమ్ కుమార్



అమలాపురం, నవంబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి): కార్తీక మాసం సందర్భంగా పంచారామ క్షేత్ర దర్శనం, శబరిమలై స్పెషల్స్ సర్వీస్లను నడిపేం దుకు ఏపీఎస్ఆర్టీసీ అమలా పురం డిపో నుండి అన్ని ఏర్పాట్లు చేసినట్లు డిపో మేనేజర్ ఐ.ప్రేమ్ కుమార్ తెలిపారు. పంచారామ క్షేత్ర స్పెషల్స్ నవంబర్ 15, 22, 29 మరియు డిసెంబర్ 6వ తేదీలలో ప్రతి ఆదివారం అమలాపురంలో రాత్రి 8 గంటలకు బయలుదేరి అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షా రామ, సామర్లకోట దర్శనం పూర్తయిన తరువాత మరుసటి రోజు రాత్రి 8 గంటలకు అమలాపురం చేరుకుం టాయి. బస్సుకు సరిపడా భక్తులు ఉండి,కోరితే ఏ రోజైనా బస్సులు నడుపబడును. అలాగే శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తులకు వారు కోరుకున్న చోట నుండి కోరుకున్న క్షేత్రాలకు తీసుకెళ్ళేందుకు 6 రోజులు,7 రోజులు టూర్ ప్రోగ్రాంలతో స్పెషల్ బస్సులు ఇస్తామన్నారు. పంచారామా, శబరిమలై స్పెషల్స్ కోసం 9959225550, రిజర్వేషన్ 9959225576, 7013868687, 7382909620 , 99088 36444నంబర్లను సంప్రదించాలన్నారు.

కుటుంబ సభ్యులపై వ్యక్తిగత దూషణలు తగదు..
బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: తోరం గౌతమ్ రాజ్



అమలాపురం, నవంబర్ 13 (సత్య దీపిక ఉదయం విలే కరి): రాజకీయాలకు సంబం ధం లేని వ్యక్తులు, ముఖ్యంగా కుటుంబా ల్లోని మహిళలను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం సమర్థనీయం కాదని వైసీపీ డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు తోరం గౌతమ్ రాజ్ తీవ్రంగా ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు సినీ నటులు అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ కుటుంబాలకు చెందిన మహిళలపై కొందరు సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న జుగుప్సాకరమైన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వా మ్యంలో పార్టీ విధానాలు, నాయకుల పనితీరును విమర్శించే హక్కు అందరికీ ఉంటుందని, కానీ ఆ పేరుతో కుటుంబ సభ్యుల గౌరవ ప్రతిష్ఠలకు భంగం కలిగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. భావప్రకటన స్వేచ్ఛ పేరుతో ఇతరుల వ్యక్తిత్వాన్ని కించపరిచే హక్కు ఎవరికీ లేదని, ఇలాంటి పోస్టులు సమాజంలో విద్వేషాలను పెంచి సామాజిక సామరస్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరించారు. అసభ్యకర పోస్టులు పెడుతున్న వారిని గుర్తించి, తగిన ఆధారాలతో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను గౌతమ్ రాజ్ కోరారు. అభ్యంతరకర కంటెంట్‌ను కట్టడి చేసేలా సోషల్ మీడియా వేదికలపై కూడా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజకీయ పోరాటం సిద్ధాంతాల మధ్యే ఉండాలి తప్ప వ్యక్తిగత దూషణలకు దిగజారకూడదని, మహిళల గౌరవాన్ని కాపాడటం అందరి బాధ్యతని ఆయన స్పష్టం చేశారు.





రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు
రావణునకు అకంపనుని ప్రబోధ

అకంపనుడనే రాక్షసుడు ఒకడు ఖరదూషణ త్రిశిరులు వధను గూర్చి రావణునకు చెప్పాడు. దేవతలు, రాక్షసులు అంతా కలిసి వచ్చినా రాముణ్ణి ఏమీ చేయలేరు కావున ఈ అరణ్యంలో నీవు మోసం చేసి ఆ రాముని భార్య అయిన సీతను ఎత్తుకురా ! ఆమె కొరకు రాముడు ప్రాణాలు విడుస్తాడు అని బోధిస్తాడు. అనగా ఇంద్రియ నిశ్చలతను చెరిపివేసే దుష్టవృత్తి సాధకున్ని ఏమీ చేయలేక సాధకుని సాధనను భ్రష్టం చేయడానికి సాధకుని నుండి ప్రకృతిని వేరు చేయడం తప్ప విడుస్తాడు అని బోధిస్తాడు. అనగా ఇంద్రియ నిశ్చలతను చెరిపి వేసే దుష్టవృత్తి సాధకున్ని ఏమీ వేరే మార్గం లేదని చెప్పడం అని అర్థం. వెంటనే రావణుడు మారీచుణ్ణి ఆశ్రయించి అతని సహా యాన్ని అర్థించాడు. మారీచుడు అనగా అపరాశక్తి యొక్క మాయాప్రవృత్తి. మరీచి అంటే ఎండ మావులు. ఇది మాయాభ్రమకు సంకేతం. ఉన్న దాన్ని లేనట్లుగా, లేని దానిని ఉన్నట్లుగా భ్రమిం పచేసే మాయాప్రకృతి. దశేంద్రియ ప్రవృత్తులు సాధకున్ని ఏమీ చేయలేని స్థితిలో మాయా ప్రకృతి యొక్క సహాయం అర్థించింది అనేది అంతరార్థం. రావణుడు మారీచుని సహాయం కోరడం.

పాఠకుల సందేహ నివృత్తి కొరకు :

దశేంద్రియ వృత్తి యొక్క కేంద్రం మాయతో మాట్లాడి సహాయం కోరడం ఏమిటి? పరమాత్మ జీవాత్మ, ప్రకృతి, మాయ, త్రిపుటి ఇంద్రియాలు, త్రిగుణాలు, విషయవాసనలు ఇవన్నీ సాధకుని లోనివే కదా ? జీవాత్మ, పరమాత్మలు ప్రకృతిని విడిచి ఉండటమేమిటి? ఇవన్నీ ఒకేచోట ఒకనికే సంబంధించి ఒకనిలోనే యున్నప్పుడు ఒకదాని సంగతి ఒకదానికి తెలియకపోవడమేమిటి? అసలు ఉన్నది సత్యపదార్థం ఒకటే అయినపుడు మరి దాని చుట్టూ ఇన్ని రూపాలేమిటి? ఒక్కటే ఇన్ని రూపాలుగా మారి ఇన్ని కార్యాలు పరస్పర విరుద్ధంగా చేయటమేమిటి? కొన్ని పనులు సాధకునికి ఉపయోగపడేవి, కొన్ని సాధకున్ని భ్రష్టు పట్టించేవిగా ఒకే సాధకునిలో ఉండటమేమిటి? సాధకుడు ఒకసారి మాయను ఛేదించి బైటపడిన తర్వాత మరలా మరలా మాయ తిరిగి ఆవరించడమేమిటి? ఒకసారి నశించినది మరలా బ్రతికి ఎలా వచ్చి సాధకుని బాధిస్తుంది. ఇదంతా అర్థం కాని గందర గోళంలా కన్పించి అనేక ప్రశ్నలు, సందేహాలు పాఠకులకు తోచడం సహజం. కావున వాటిని నివారణ చేయడానికి ఇక్కడ కొంత సమయం తీసుకుని కొన్ని విషయాలు విచారణ చేద్దాం.

ఇందులో చిట్టచివరిది ఇంద్రియ నివృత్తి. మొట్టమొదటిది ఆనందరూప పరమాత్మ నిజానికి ఆ పరమాత్మ యొక్క లీలలే మిగిలినవన్నీ. ఇంద్రియ వృత్తుల నుండి మాయను తప్పించి ఆ మాయ నుండి వాసనాప్రకృతిని తప్పించి ఆ వాసనాప్రకృతి నుండి జీవుణ్ణి తప్పించి చూస్తే చివరకు ఆనంద రూప పరమాత్మ మిగిలి మనకు సాక్షాత్కరిస్తుంది. ఈ విధంగా ప్రకృతిని పరమాత్మలో కలిపి చూడటమే ప్రకృతి పురుషుల ఐక్యానుసంధానము అనగా ముక్తిసాధన. ఈ సాధనలో పరాప్రకృతికి సంబంధించిన వృత్తులు పైకి, అపరాప్రకృతికి సంబంధించిన వృత్తులు క్రిందికీ సాధకున్ని ఆకర్షిస్తూ క్షోభపెడుతుంటాయి. ఈ సంఘర్షణను సాక్షిమాత్రంగా చూడగల సాధకుడు గమ్యాన్ని సులువుగా చేరుకుంటాడు. సత్త్వగుణవృత్తులూ, తమోగుణవృత్తులూ అన్నీ చివరకు ఆనందపరమాత్మతో ఐక్యపడ డాన్కే ఇష్టపడుతుంటాయి. కానీ మధ్యలో ఒక దానితో ఒకటి పోటీ పడుతుంటాయి. ఆ పోటీ సంఘ ర్షణ పూర్వజన్మ కర్మవాసనా ప్రాబల్యాన్ని బట్టి హెచ్చుతగ్గులుగా ఒక్కొక్కరిలో ఒక్కొక్క విధంగా వుంటుంది. వాసనాబద్ధంగా కర్మలు జరగడం నిజమే అయినా సాధనల వల్ల ఆ వాసనా తీవ్రతను బలహీనపరచి, జన్మపరంపరలను తగ్గించుకుంటూ, గమ్యస్థానం (మోక్షం)కు చేరాలి. ఈ కథలో మారీచుడు, రావణుడు, రాక్షసులు అందరూ కూడా రాముని చేతిలో చచ్చిపోయి ఆయనతో కలిసి పోవడమే (ఆత్మైక్యం పొందడమే) చివరకు జరిగేది. ఆ ఆత్మైక్యసంధానం జరగడాన్కి ఎంత సంఘర్షణ, సాధన జరిగింది గమనించాలి. మన నిత్య జీవితంలో కూడా నిరంతరం విరుద్ధములైన, అన్యోన్యమైన, ఎన్నో రకముల మనోవృత్తులు మనకు తారసపడుతూ ఒక పరి సంతోషము ఒక పరి దుఃఖము కష్టము, నష్టము, పుణ్యము, పాపము ఇలా క్షణంక్షణం మారే మనోప్రవృత్తులతో జీవితం సాగిపోతూ యుంటుంది. ఈ జీవన విధానాన్ని సాక్షిమాత్రంగా దర్శించగలిగినప్పుడు ఉత్పన్నమయ్యే మానసిక సంఘర్షణే పరా అపరా ప్రకృతుల పరస్పర యుద్ధం. రామాయణంలోని పాత్రలు కూడా అంతే, ఈవిధమైన ఆధ్యాత్మిక మార్గాన్ని పరిశోధించుకుంటూ జీవించియున్నంత కాలం ఉన్నత మార్గంలో, సత్త్వగుణ ప్రధాన మార్గంలో జీవిస్తూ తననను తాను తెలుసుకుని, సాధనాసంపత్తి పరుడై, సద్గురుమార్గంలో ప్రవేశించి, పరమాత్మ స్వరూపంగా పరిణామం చెందడమే ముక్తి. జన్మకు రాని మార్గం... ఖరదూషణ త్రిశిరులు చంపబడగా హతశేషుడైన రాక్షసుడు ఒకడు అకంపనుడను రావణుని దగ్గరకు వచ్చి ఖరదూషణాదుల వధ గురించి తెలిపాడు. మరియు ఇలా చెప్తాడు.

(ఇంకా ఉంది)

బాలలే భారత భవిష్యత్తు - సృజనాత్మకతకు వేదికగా పలివెల సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్
"ఈరోజు పిల్లల చేతుల్లోనే రేపటి భారతదేశం ఉంది." - ప్రిన్సిపాల్ సునీత సెయింట్ జాన్స్



కొత్తపేట, నవంబర్ 13 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) : భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటాం. పిల్లలంటే నెహ్రూగారికి ఎంతో ప్రేమ. అందుకే ఆయనను పిల్లలు ఆప్యాయంగా "చాచా నెహ్రూ" అని పిలిచేవారు. బాలల దినోత్సవం కేవలం ఒక వేడుక కాదు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారి కలలకు రెక్కలు తొడిగి, వారి సృజనాత్మక ఆలోచనలకు సరైన వేదికను అందించాల్సిన రోజు.

ఈ సందర్భంలో పలివెల సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థినీ విద్యార్థుల సృజనాత్మకతను ప్రత్యేకంగా అభినందించాల్సిన అవసరం ఉంది. చదువుతో పాటు ఆలోచించడం, ప్రశ్నించడం, కొత్తగా ప్రయత్నించడం, తమ ప్రతిభను వివిధ రూపాల్లో ప్రదర్శించడం వంటి లక్షణాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరం. పుస్తకాల్లోని జ్ఞానం మాత్రమే విద్య కాదు. ఒక ఆలోచనను చిత్రంగా మలచడం, ఒక సమస్యకు కొత్త పరిష్కారం ఆలోచించడం, వేదికపై ధైర్యంగా మాట్లాడటం, కథ చెప్పడం, కవిత రాయడం, పాట పాడటం, నృత్యం చేయడం, విజ్ఞాన ప్రయోగాలు చేయడం, ప్రకృతిని పరిశీలించడం – ఇవన్నీ విద్యార్థుల సృజనాత్మకతకు ప్రతిబింబాలు.

సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల్లో ఈ సృజనాత్మకతను మనం చూద్దాం... వారి ఆలోచనలను విందాం... వారి ప్రతిభను అభినందిద్దాం. ప్రతి చిన్నారి ఒక ప్రత్యేకమైన ప్రపంచం. ప్రతి విద్యార్థిలోనూ ఒక కొత్త ఆలోచన, ఒక కొత్త ప్రతిభ, ఒక కొత్త భవిష్యత్తు దాగి ఉంటుంది. ఆ ప్రతిభను గుర్తించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం యొక్క బాధ్యత. చాచా నెహ్రూ కలలుగన్న భారతదేశం శాస్త్రీయ దృక్పథం కలిగిన, ప్రశ్నించే, ఆలోచించే, సృజనాత్మకతతో ముందుకు సాగే యువతతో నిర్మితమవుతుంది. అందుకే పిల్లలకు మార్కుల కోసం మాత్రమే కాకుండా, జీవితాన్ని అర్థం చేసుకునే విద్య, ఆలోచించే స్వేచ్ఛ, సృజనాత్మకతను ప్రోత్సహించే వాతావరణం అవసరం. పలివెల సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షిద్దాం.

వారి చేతుల్లో పుస్తకాలు ఉండాలి...వారి మనసుల్లో మంచి ఆలోచనలు ఉండాలి...వారి కళ్లలో భవిష్యత్తు కలలు ఉండాలి. వారి అడుగుల్లో ఆత్మవిశ్వాసం ఉండాలి. వారి సృజనాత్మకతతో సమాజం వెలు గొందాలి. ఈ బాలల దినోత్సవం సందర్భంగా సెయింట్ జాన్స్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. "పిల్లలను ప్రేమిద్దాం... వారి ప్రతిభను గుర్తిద్దాం...వారి ఆలోచనలకు రెక్కలు తొడుగుదాం...రేపటి భారతదేశాన్ని వారి చేతుల్లో నిర్మిద్దాం.

జిల్లాలో మొట్టమొదటిగా పంచాయతీ ఏకగ్రీవ
సర్పంచ్ గా బోణీ కొట్టిన ఆర్యవైశ్య మహిళ రోజా



అమలాపురం, నవంబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం బి.దొడ్డవరం గ్రామ పంచా యతీ సర్పంచ్ గా పాటోలు రోజారాణి మధుని గ్రామ స్తులు ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మొట్టమొదటి పంచాయతీగా బి.దొడ్డవరం గ్రామం ఏకగ్రీవ ఎన్నికను సాధించి చరిత్ర సృష్టించింది. ఆర్య వైశ్య మహిళకు అవకాశం ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు డాక్టర్ కంచర్ల బాబి, పోశెట్టి సూరిబాబు మరియు కార్యవర్గం తరపున హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి రోజారాణి మధు కృషి చేస్తారని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామంలో ఏకగ్రీవ ఎన్నికతో ఐక్యత చాటిన గ్రామస్తులను అందరూ అభినందించారు. సర్పంచ్ గా ఎన్నికైన రోజారాణి మధుకు గ్రామస్తులు, ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు చూడబోతున్నారు.
17 తేదీ నాటికీ మూగ జీవులను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రయత్నం చేయండి.
వరదలు, వాగులు, నదులు పొంగి పొర్లుతాయి.
రైతులు, వృద్ధులు, పిల్లలు జాగ్రత్తలు తీసుకోవాలి.

గోకవరంలో ప్రచార జోరు!
ఎక్కడికి వెళ్లినా గాజింగం వల్లిదేవి సత్తిబాబుకు జననీరాజనం!

గోకవరం – నవంబర్ 13: సత్య దీపిక ఉదయం విలేఖరి – తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు బలపరిచిన గోకవరం సర్పంచ్ అభ్యర్థి గాజింగం వల్లిదేవి సత్తిబాబు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎక్కడికి వెళ్లినా గ్రామ ప్రజలు పూలమాలలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలుకుతూ జననీరాజనాలు పలుకుతున్నారు. ఈ సందర్భంగా వల్లి దేవి సత్తిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆశీస్సులతో జగ్గంపేట సర్పంచ్ అభ్యర్థిగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు నన్ను బలపరిచాయి. మీ చల్లని ఆశీస్సుల కోసం మీ ముందుకు వస్తున్నాం. రేపు జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో మమ్మల్ని అఖండ మెజారిటీతో గెలిపిస్తే గోకవరం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం. త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం ఇలా అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పిస్తూ మీ మన్ననలు పొందుతాం. ప్రభుత్వం అండ కూడా మాపై ఉంది. ఇవన్నీ చేయగల సమర్థత ఉన్న నాయకుడు జ్యోతుల నెహ్రూ గారి నాయకత్వంలో పనిచేస్తున్నాం. కాబట్టి మమ్మల్ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరి ప్రార్థిస్తున్నాం అని అన్నారు. ప్రచార కార్యక్రమంలో నూతనంగా విజయం సాధించిన ఎంపీటీసీలు అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఈతకోట ప్రజా సమస్యలపై స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణశర్మ



రావులపాలెం, నవంబర్ 13 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో నెలకొన్న పారిశుధ్య లోపాలు, వీధి దీపాల సమస్యలపై గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేస్తూ, గ్రామానికి చెందిన ప్రజాసేవకుడు గంద్రోతు దుర్గాసురేష్ గురువారం వెలుగులోకి తీసుకువచ్చిన కథనానికి గ్రామ పంచాయతీ యంత్రాంగం సానుకూలంగా స్పందించింది. ఈ నేపథ్యంలో గ్రామంలో పేరుకుపోయిన చెత్తా,చెదారాలను తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శుక్రవారం పారిశుధ్య పనులు చేపట్టారు. ప్రజల ఆరోగ్యం, గ్రామ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ చెత్తా,చెదారాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలపై ఏర్పాటు చేసిన లైట్లు పనిచేయక పోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణశర్మ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ, మరో రెండు మూడు రోజుల్లో వీధి దీపాలకు అవసరమైన మరమ్మతులు చేయించి, విద్యుత్ స్తంభాలపై లైట్లు ఏర్పాటు చేయించి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో నెలకొన్న ప్రజా సమస్యలను బాధ్యతగల పౌరుడిగా గుర్తించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం చొరవ చూపిన వారిలో గంద్రోతు దుర్గాసురేష్ కృషి అభినందనీయం. అదేవిధంగా ప్రజల ఇబ్బందులను గుర్తించి, సమస్యలపై సానుకూలంగా స్పందించడమే కాకుండా క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనులు చేపట్టిన గ్రామ పంచాయతీ కార్యదర్శి చర్యలు అభినందనీయమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోవడం పాలనా బాధ్యత... వాటి పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం,పరిశుభ్రమైన గ్రామం, వెలుగులు నిండిన వీధులే మనందరి లక్ష్యం ప్రజల తరఫున స్పందించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన గంద్రోతు దుర్గాసురేష్‌ను, సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టిన పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

దీపశ్రీ (డైలేటెడ్ కార్డియోమయోపతి) బాధపడుతున్న చిన్నారికి సీఎం సహాయ నిధి

125000/- చెక్కు అందించిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి



కడియం నవంబర్13(సత్య దీపిక ఉదయం స్టాఫ్ రిపోర్టర్): కడియం మండలం దుళ్ల గ్రామం ఎర్రకాలోనిలో నివాసం ఉంటున్న నల్లమిల్లి సత్తిబాబు,సత్యదేవిల 3 సంవత్సరాల కుమార్తె దీపశ్రీ (డైలేటెడ్ కార్డియోమయోపతి)గుండెకు రక్తసరఫరా అయ్యే రెండు నాళాలు మూసుకుపోవడం అనే వ్యాధితో బాధపడుతుంది. చికిత్స నిమిత్తం 3,00,000 రూపాయలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పడంతో ఆర్థిక స్థోమత అంతగా లేని కుటుంబ సభ్యులు ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ఉన్న విషయం కాలనీ యువకులకి తెలియజేయగా వారు దుళ్ల గ్రామ కూటమి జనసేన యువ నాయకులు సూరపురెడ్డి భరత్ దృష్టికి జనసేన నాయకులు తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన భరత్ రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే ఎమ్మెల్యే స్పందించి చిన్నారి వైద్య వివరాలను అమరావతి పంపి సీఎం సహాయనిధి ఎల్ ఓ సి (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా 1,25,000 ఆర్డర్ లెటర్ ను పాప కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా చిన్నారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్ట సమయంలో విషయం తెలిసిన వెంటనే స్పందించి సహాయం అందించిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్లకు, సూరపురెడ్డి భరత్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం లో నిరుపేదలు ఈ సీఎం సహాయనిధి (ఎల్ ఓ సి) ఫండ్ అన్నది అని ఎవరికైనా అత్యవసర పరిస్థితుల్లో చికిత్సకు ముందుగా అందుతుందని కావున ప్రజలు వినియోగించుకోవాలని అయిన కోరారు.

ప్రకృతిని కాపాడటమే నాగుల చవితి సందేశం



కొత్తపేట,నవంబర్ 13 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – నాగుల చవితి పర్వదినాన్ని కేవలం పూజా సంప్రదాయంగా కాకుండా, మన పూర్వీకుల ప్రకృతి పరిరక్షణగా చెప్పొచ్చు.

నాగుల చవితి -- భక్తి, శాస్త్రీయ ఆలోచన కలిసిన పర్వదినం

భారతీయ సంస్కృతిలో ప్రతి పండుగ వెనుక ఒక ఆధ్యాత్మిక భావనతో పాటు ప్రకృతి, జీవ వైవిధ్యం, మానవ జీవన విధానానికి సంబంధించిన లోతైన సందేశం దాగి ఉంటుంది. అలాంటి విశిష్టమైన పర్వదినాల్లో నాగుల చవితి ఒకటి. నాగులను దైవ స్వరూపంగా భావించి పూజించడం ఒకవైపు భక్తికి ప్రతీక అయితే, పాములను మరియు వాటి ఆవాసాలను కాపాడుకోవాలనే సందేశం మరోవైపు పర్యావరణ పరిరక్షణకు ఎంతో దగ్గరగా ఉంటుంది.

భక్తి కోణంలో నాగుల చవితి – హిందూ సంప్రదాయంలో నాగులకు ప్రత్యేకమైన స్థానం ఉంది. శివుని మెడలో నాగేంద్రుడు అలంకారంగా ఉండటం, శ్రీమహావిష్ణువు ఆదిశేషునిపై శయనించడం వంటి పురాణ ఘట్టాలు నాగులకు ఉన్న పవిత్రతను తెలియజేస్తాయి.

నాగుల చవితి రోజున మహిళలు, కుటుంబ సభ్యులు నాగదేవతను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. నాగుపుట్ట వద్ద పూజలు నిర్వహించడం, పాలు, పసుపు, కుంకుమ, పూలతో నాగదేవతను ఆరాధించడం వంటి ఆచారాలు అనేక ప్రాంతాల్లో కనిపిస్తాయి.

ఈ పూజల వెనుక ఉన్న ప్రధాన భావన “సర్వ జీవుల పట్ల గౌరవం”. మనిషి మాత్రమే ఈ భూమిపై జీవించడానికి హక్కుదారు కాదని, ప్రతి జీవికి ప్రకృతిలో ఒక ప్రత్యేక స్థానం ఉందని మన సంప్రదాయం గుర్తుచేస్తుంది. నాగదేవతను పూజించడం ద్వారా కుటుంబానికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతానం, శుభం కలగాలని భక్తులు ప్రార్థిస్తారు. ముఖ్యంగా మహిళలు కుటుంబ క్షేమం కోసం భక్తితో వ్రతాలు, పూజలు నిర్వహిస్తారు.

శాస్త్రీయ కోణంలో నాగుల ప్రాధాన్యత – పాములు ప్రకృతి సమతుల్యతలో అత్యంత ముఖ్యమైన జీవులు. ముఖ్యంగా ఎలుకలు, కప్పలు మరియు కొన్ని చిన్న జంతువుల సంఖ్యను నియంత్రించడంలో పాములు కీలక పాత్ర పోషిస్తాయి. వ్యవసాయ ప్రాంతాల్లో ఎలుకలు పంటలకు భారీ నష్టం కలిగిస్తాయి. పాములు ఎలుకలను ఆహారంగా తీసుకోవడం ద్వారా వాటి సంఖ్యను సహజంగా నియంత్రిస్తాయి. అందువల్ల పాములు రైతులకు పరోక్షంగా మేలు చేసే జీవులు.

పాములు ఆహార గొలుసులో ఒక ముఖ్యమైన భాగం. పాముల సంఖ్య తగ్గిపోతే ఆహార గొలుసులో అసమతుల్యత ఏర్పడి, కొన్ని జీవుల సంఖ్య విపరీతంగా పెరిగే అవకాశం ఉంటుంది. దీనివల్ల వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థపై ప్రభావం పడుతుంది.

అందుకే నాగుల చవితిని ఒక కోణంలో చూస్తే, మన పూర్వీకులు ప్రకృతిలోని జీవ వైవిధ్యాన్ని గౌరవించడానికి ఏర్పరచుకున్న ఒక సామాజిక--ఆధ్యాత్మిక సంప్రదాయంగా కూడా అర్థం చేసుకోవచ్చు.

నాగుపుట్ట -- ప్రకృతి యొక్క చిన్న జీవావరణం

నాగుపుట్టలు కేవలం పాముల నివాసాలు మాత్రమే కాదు. వాటి చుట్టూ అనేక రకాల చిన్న జీవులు, పురుగులు, సూక్ష్మజీవులు జీవిస్తాయి. మట్టిలో జరిగే సహజ జీవ ప్రక్రియలకు కూడా ఇలాంటి ప్రాంతాలు ఉపయోగపడతాయి. అందువల్ల నాగుపుట్టలను ధ్వంసం చేయకుండా, వాటి సహజ ఆవాసాలను కాపాడటం పర్యావరణ పరిరక్షణలో ఒక భాగం. అయితే ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి. నిజమైన పాములకు పాలు తాగించడం శాస్త్రీయంగా అవసరం లేదు. పాములు సాధారణంగా పాలను ఆహారంగా తీసుకునే జీవులు కావు. పాము కనిపించినప్పుడు దానిని పట్టుకోవడం, బాధించడం లేదా దగ్గరగా వెళ్లడం కూడా ప్రమాదకరం. పాము కనిపిస్తే శిక్షణ పొందిన స్నేక్ రెస్క్యూ సిబ్బంది లేదా అటవీశాఖ సహాయం తీసుకోవడం ఉత్తమం.

భక్తి అంటే ప్రకృతిని కాపాడటం కూడా మన సంప్రదాయంలో దేవుడిని పూజించడం మాత్రమే భక్తి కాదు. దేవుని సృష్టిని కాపాడటం కూడా భక్తిలో భాగమే.

నాగుల చవితి మనకు ఇచ్చే గొప్ప సందేశం ఇదే:

“ప్రకృతిని గౌరవించు – ప్రతి జీవిని కాపాడు – పర్యావరణ సమతుల్యతను నిలబెట్టు.” ఈరోజు ఆధునిక సమాజంలో అడవుల నరికివేత, చెరువుల ఆక్రమణ, వ్యవసాయ భూముల మార్పు, రసాయనాల అధిక వినియోగం వంటి కారణాలతో అనేక జీవుల సహజ ఆవాసాలు తగ్గిపోతున్నాయి. ఈ నేపథ్యంలో నాగుల చవితి వంటి పండుగలు మనకు ప్రకృతితో మన అనుబంధాన్ని గుర్తు చేస్తాయి. నాగుల చవితి కేవలం ఒక పూజా పర్వదినం కాదు. ఇది భక్తిని, ప్రకృతి ప్రేమను, జీవ వైవిధ్య పరిరక్షణను కలిపే ఒక గొప్ప భారతీయ సంప్రదాయం. ఒకవైపు నాగదేవతను భక్తితో ఆరాధిస్తూ, మరోవైపు పాముల సహజ ఆవాసాలను కాపాడుతూ, వాటిని హింసించకుండా, ప్రకృతిని పరిరక్షించే బాధ్యతను స్వీకరిస్తేనే ఈ పండుగ యొక్క అసలైన స్ఫూర్తిని ఆచరించినట్లవుతుంది.

భక్తిలో శాస్త్రీయ ఆలోచన ఉండాలి. శాస్త్రంలో ప్రకృతిపై గౌరవం ఉండాలి. ప్రకృతిని కాపాడటమే నిజమైన పండుగ సందేశం.

ప్రకృతి మాతకు వందనం సర్వ జీవులకు శుభం కలగాలి.

నర్సాపురం లో భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

పుట్టలో పాలు పోసేందుకు తెల్లవారుజాము నుంచే భక్తుల బారులు

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు.



నర్సాపురం నవంబర్ 13 సత్య దీపిక ఉదయం విలేఖరి – నర్సాపురం పట్టణంలో నాగుల చవితి పర్వదిన వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. నాగదేవతల ఆరాధనకు ప్రత్యేకమైన ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ రోడ్డులో పుట్టల వద్ద నాగదేవత పుట్టల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలు, పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది. పుట్టలో పాలు పోసి నాగదేవతలకు మొక్కులు చెల్లించుకునేందుకు మహిళలు, పురుషులు, చిన్నారులు బారులు తీరారు

తెల్లవారుజాము నుంచే భక్తుల రాక... నాగుల చవితి పర్వదినం సందర్భంగా ఉదయం సూర్యోదయానికి ముందే భక్తులు నిద్రలేచి ఇళ్ల వద్ద పూజలు నిర్వహించి, సంప్రదాయబద్ధంగా ఆలయాలకు బయలుదేరారు. ఆలయానికి భక్తులు కుటుంబ సమేతంగా చేరుకున్నారు. అలాగే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ రోడ్డు కాలువ పక్కన ప్రాంతంలోని నాగదేవత పుట్టల వద్ద పాలు పోసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు క్యూ కట్టారు. దీంతో ఆయా ప్రాంతాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. పుట్టల వద్ద మహిళలు పూజా సామగ్రితో వేచి ఉండి తమ వంతు రాగానే భక్తిపూర్వకంగా పాలు పోసి నాగదేవతలను దర్శించుకున్నారు.

భక్తులు పుట్టలో పాలు పోసి.ప్రత్యేక పూజలు...

నాగుల చవితి రోజున నాగదేవతలను ఆరాధించడం హిందూ సంప్రదాయంలో విశిష్టమైన ఆచారంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా భక్తులు పుట్టలకు పాలు సమర్పించి, పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, పూజా ద్రవ్యాలతో నాగదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కొబ్బరికాయలు కొట్టి, దీపారాధనలు నిర్వహించి తమ మొక్కులను చెల్లించుకున్నారు. కొందరు భక్తులు కుటుంబ సభ్యుల పేర్లతో ప్రత్యేక పూజలు చేయగా, మరికొందరు తమ పిల్లల ఆయురారోగ్యాలు, కుటుంబ క్షేమం కోసం నాగదేవతలను కోరారు..

మహిళల సందడితో ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ....

ఈ పర్వదినంలో మహిళలు ప్రత్యేక ఆసక్తితో పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తులు ధరించి, పూజా సామగ్రిని తీసుకుని ఆలయాలకు చేరుకున్న మహిళలు నాగదేవతలకు పూజలు నిర్వహించారు. తమ కుటుంబాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపదలు కలగకుండా కాపాడాలని నాగదేవతలను వేడుకున్నారు. సర్పదోషాలు తొలగి సకల శుభాలు కలగాలని భక్తిపూర్వకంగా నాగదేవతకు పూజలు నిర్వహించారుతరతరాలుగా వస్తున్న సంప్రదాయాలకు ప్రతీక నాగుల చవితి....

నాగుల చవితి పండుగకు మన హిందూ సంప్రదాయంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. ప్రకృతిలోని ప్రతి జీవికి ప్రాధాన్యతనిస్తూ, నాగదేవతలను దైవస్వరూపంగా భావించి పూజించడం ఈ పర్వదినంలోని ప్రధాన విశిష్టత. ముఖ్యంగా కార్తీక మాసంలో వచ్చే నాగుల చవితి రోజున భక్తులు అత్యంత నియమనిష్ఠలతో ఉపవాసాలు పాటిస్తూ, నాగదేవతలను ఆరాధించడం ఆనవాయితీగా వస్తోంది. పెద్దలు పాటించిన ఆచారాలను నేటి తరం కూడా కొనసాగిస్తూ భక్తితో పూజల్లో పాల్గొనడం విశేషం....

భక్తులతో కిటకిటలాడిన ఆలయ పరిసరాలు....

, ఆర్ అండ్ బి రోడ్డు లో కాలువ ప్రక్కగా ఉన్న పుట్టల వద్ద నాగదేవత పుట్టల వద్ద ఉదయం నుంచి భక్తుల రద్దీ కొనసాగింది. భక్తుల రాకతో ఆయా ప్రాంతాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. నాగదేవతల నామస్మరణలు, పూజా కార్యక్రమాలు, భక్తుల ప్రార్థనలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు దర్శనాలు చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మొత్తంగా నర్సాపురం పట్టణంలో నాగుల చవితి వేడుకలు భక్తి పారవశ్యానికి, ఆధ్యాత్మిక చింతనకు, తరతరాలుగా వస్తున్న భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచాయి. పలు దేవాలయాల్లో వివిధ ప్రాంతాల్లో భక్తుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన నాగుల చవితి వేడుకలతో నర్సాపురం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది.....

పాత బండారులంకలో భక్తిశ్రద్ధలతో నాగులచవితి వేడుకలు



అమలాపురం, నవంబర్ 13 (సత్య దీపిక ఉదయం విలేకరి) :

అమలాపురం రూరల్ మండలం పాత బండారులంక గ్రామంలో పవిత్ర నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు భక్తిశ్రద్ధలతో నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచే గ్రామంలోని పుట్టల వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు చేరుకుని పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చలిమిడి, పానకం, బుర్రగుజ్జులు, తేగలు తదితర నైవేద్యాలను సమర్పించారు. పసుపు, కుంకుమ, పాలు, పచ్చి చలిమిడితో పుట్టలకు పూజలు చేసి హారతులు ఇచ్చారు. పుట్ట మట్టిని భక్తితో ధరించి నాగేంద్రుడిని దర్శించుకుని కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. గ్రామంలో ఉదయం నుంచే పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు, వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా నాగులచవితి వేడుకలను జరుపుకున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టీ చింతా శంకరమూర్తి, చంద్రకళ దంపతులు పాల్గొని నాగేంద్రుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.









జాతీయ తెలుగు దినపత్రిక

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి



ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణే గమ్యస్థానం!

▶ మౌలిక సదుపాయాలు, నైపుణ్య మానవ వనరులు.. ▶ అనుకూల వాతావరణంతో పెట్టుబడులకు స్వర్గధామంగా తెలంగాణ ▶ భారత్ సమ్మిట్‌తో ప్రపంచానికిచాటిచెబుతున్నాం ▶ సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాదు,సత్యదీపిక ఉదయం :

తెలంగాణలో మౌలిక సదుపాయాలు, మానవ వనరులు, అనువైన వాతావరణం నేపథ్యంలో ఈ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతమని ప్రపంచానికి చాటిచెప్పడానికే ప్రభుత్వం భారత్ సమ్మిట్ నిర్వహిస్తోందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు రోజులపాటు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు సంబంధించి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ , వివేక్ వెంకటస్వామి , మహమ్మద్ అజారుద్దీన్ , కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ కుర్షీద్ , పలువురు ఎంపీలతో కలిసి ముఖ్యమంత్రి బోధి పెవిలియన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 నేపథ్యంలో తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న సానుకూలమైన పరిస్థితులను ప్రపంచానికి వివరించేందుకు ఈ భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి వివరించారు.

⇨ 9

రబీ ప్రణాళిక.. విద్య, భూసేకరణపై

ప్రత్యేక దృష్టి!

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- కీలక అంశాలపై నిర్దిష్ట కార్యాచరణతో ముందుకెళ్లాలి - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

రాబోయే రబీ సీజన్ ప్రణాళిక, విద్య, భూసేకరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి



సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అటవీ, వ్యవసాయ శాఖల అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్‌కు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలని, రైతులకు అవసరమైన సాగునీటి సదుపాయాలు కల్పించేందుకు సూక్ష్మ సేద్యం, ఉద్యానవన శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు నమోదు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించాలని, కూరగాయల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రాయితీ విత్తనాల పంపిణీ, పంటల మార్పిడి, సూక్ష్మ సేద్య పరికరాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

⇨8

50 శాతం హాజరు ఉంటేనే పరీక్షాకేంద్రం -డిఐఈఓ జాదవ్ పరశురాం

లోకేశ్వరం సత్యదీపిక ఉదయం న్యూస్



ఎలాంటి బరువు బాధ్యతలు తెలియని విద్యార్థి దశలో చదువుల పట్ల నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో అష్ట కష్టాలు తప్పవని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జాదవ్ పరుశురాం విద్యార్థులకు సూచించారు. లోకేశ్వరం మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులచే సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు..... వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించడంతో పాటు క్రమం తప్పకుండా స్టడీ అవర్స్ నిర్వహించాలని,కాలేజీకి సక్రమంగా హాజరుకాని విద్యార్థుల ఇళ్ళకి వెళ్ళి చదువుల ప్రాముఖ్యతను వివరించి వచ్చేలా చేయాలని సూచించారు.

(మిగితా...8లో)



మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

భారతదేశంలోనే తొలిసారిగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక సామాజిక భద్రతా పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం

ప్రతి కుటుంబానికి భరోసా..

ఇందిరమ్మ బీమా పకడ్బందీగా అమలు!

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి లోపాలు ఉండకూడదు - అర్హులందరికీ ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపట్టాలి - ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో పథకం అమలు, కార్యాచరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు కుల, ప్రాంత, వర్గ భేదాలకు అతీతంగా 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన కుటుంబ పెద్దకు ఈ పథకం వర్తించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు

⇨ 8

నీటి లభ్యత ఆధారంగానే

రబీ సాగు ప్రణాళిక!

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలి -నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలి - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

రాబోయే రబీ 2026-27 సీజన్‌లో ప్రాజెక్టుల్లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళిక రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో వరి సాగును తగ్గించి, ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని సూచించారు.శుక్రవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ ప్రణాళిక, ధాన్యం కొనుగోళ్లు, విద్యాశాఖ, విద్యా మౌలిక సదుపాయాలు, భూసేకరణ, వీధి కుక్కల నియంత్రణ, VB-GRAMG పనుల పురోగతిపై సీఎస్ సమీక్షించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలెక్టరేట్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు.రైతులకు నీటి లభ్యతను బట్టి పంటల ఎంపికపై అవగాహన కల్పించాలని, పంటల వైవిధ్యీకరణతో పాటు సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహించాలని సీఎస్ సూచించారు. రైతు ఐడీ నమోదు, కస్టమ్ హైరింగ్ కేంద్రాల ఏర్పాటు, ఖరీఫ్ ఉత్పాదకత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు వ్యాపారులకు ధాన్యం విక్రయించిన రైతులకు సైతం కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను ముందుగానే సిద్ధం చేసి రైతుల వివరాల నమోదు పూర్తి చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరును ఎఫ్‌ఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తూ కనీసం 90 శాతానికి పెంచాలని సూచించారు.

⇨ 8

బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలి

- మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :



బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్‌తో కలిసి బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ, మహిళా, శిశు సంక్షేమ, పోలీస్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల బాలికలు అనారోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని, మానసిక పరిపక్వత పెరగకపోవడంతో పాటు జీవితంపై సరైన అవగాహన ఏర్పడకుండా వారి భవిష్యత్తు దెబ్బతింటుందని తెలిపారు.

మిగితా...8లో

ఓసిపి-1 బేస్ వర్క్ షాప్ లో సెక్షన్ లను కుదించడం .... సరి కాదు ...

- టిబీజి కెఎస్.ఆర్ జి త్రీ వైస్ ప్రెసిడెంట్ సాంబయ్య



సత్య దీపిక ఉదయం సింగరేణి ప్రతినిధి :

ఓసిపి వన్ బేస్ వర్క్ షాప్ లో సెక్షన్లను కుదించి ఇతర సెక్షన్ లోకి మార్చడం కార్మికులను ఇబ్బంది పెట్టడమేనని ఆర్జి త్రీ టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ నాగలి సాంబయ్య అన్నారు.శుక్రవారం సాయంత్రం ఓసిపి వల్ల కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఇన్చార్జి ప్రాజెక్టు ఆఫీసర్ రావుల పాపయ్యకు వినతి పత్రం అందజేశారు.సెక్షన్లను కుదించి కార్మికులను ఇబ్బంది చేస్తూ వ్యవహరించడం సరియైన పద్ధతి కాదని మెయింటనెన్స్ సెక్షన్ తీసివేసి వేరే సెక్షన్ లలో కలపడం వలన మెషినరీ సరిగా మెయింటనెన్స్ కాకపోవడం జరుగుతుంది, కార్మికులు కూడా ఇబ్బంది పడుతున్నారు కనుక సెక్షన్‌ను యధావిధిగా ఉంచాలని,అక్కడి కార్మికులను కూడా అదే సెక్షన్ లో ఉంచాలని డిమాండ్ చేశారు.అనంతరం మెమోరాండం ఇవ్వడం జరిగింది కాగా ఈ కార్యక్రమంలో దేవ శ్రీనివాస్,ఈసంపల్లి రమేష్, హరికిషన్ పోతరాజు రవి, కేశవరావు భోగం పూర్ణాకర్,బుద్దె ఉదయ్,బండి బాబురావు సత్యనారాయణ,అభిలాష్,కూతాటి వెంకటయ్య, రామకృష్ణ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని

పకడ్బందీగా అమలు చేయాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నిర్మల్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా పథకం ద్వారా భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దేశంలోనే వినూత్నమైనదని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని తెలిపారు. కులం, మతంతో సంబంధం లేకుండా తెలంగాణలోని ప్రతి కుటుంబానికి జీవిత బీమా రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా భద్రత కల్పించనున్నట్లు తెలిపారు.భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభిస్తారని, అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా పథకం అమల్లోకి వస్తుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. నవంబర్ 14న జవహర్‌లాల్ నెహ్రూ జయంతి



నుంచి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ప్రారంభించాలని సూచించారు. నవంబర్ 19న ప్రతి గ్రామంలో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసి కుటుంబాల వివరాలు సేకరించాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాలు, మండలాలు, డివిజన్లు, పట్టణ వార్డుల స్థాయిలో నమోదు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి పథకం సమాచారం చేరేలా చూడాలన్నారు.

⇨ 8

నీటి లభ్యత ఆధారంగానే రబీ సాగు ప్రణాళిక!

- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలి -నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవాలి - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మొదటి పేజీ తరువాయి...

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల మెరుగుదలకు డిజిటల్



అభ్యసన వేదికలను వినియోగించుకోవాలన్నారు.రూసా 2.0, పీఎం ఉషా, సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల కింద చేపట్టిన పనులను వేగవంతం చేసి, మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.11 వేల కోట్లతో చేపట్టిన 87 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులను, రూ.1,108 కోట్లతో మంజూరైన 115 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు.వీధి కుక్కల నియంత్రణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో కుక్కలను గుర్తించి నిబంధనల ప్రకారం పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. VB-GRAMG పథకం కింద నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు దోహదపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కాలువల శుభ్రతతో పాటు ఇతర పనులను సకాలంలో పూర్తి చేయాలని సీఎస్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ఆర్డీవో జగదీశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి...

ముందుగానే ప్రతి గ్రామంలో టాంటాం ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. పంచాయతీ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు.కుటుంబ పెద్ద తమ కుటుంబానికి సంబంధించిన నామినీ వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఉంటుందని, ఒకరు లేదా ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ప్రతిపాదించవచ్చని వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, కుటుంబానికి సంబంధించిన జీవిత బీమా కవరేజీ కోసం 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల కుటుంబ సంపాదన సభ్యుల వివరాలను కచ్చితంగా సేకరించాలని సూచించారు. దరఖాస్తులో జిల్లా, మండలం, గ్రామం లేదా వార్డు వివరాలతో పాటు బీమా పొందే వ్యక్తి పేరు, తండ్రి లేదా భర్త పేరు, లింగం, ఆధార్ ప్రకారం పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ నమోదు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి ఆధార్ నంబర్లు సేకరించాలన్నారు.నామినీ పేరు, సంబంధం, ఆధార్ వివరాలతో పాటు ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలుగా ఉంటే వారికి కేటాయించే వాటా వివరాలను నమోదు చేయాలని తెలిపారు. దరఖాస్తుల డిజిటలైజేషన్‌లో పొరపాట్లకు తావివ్వొద్దు సేకరించిన దరఖాస్తులను డిజిటలైజేషన్ చేసి, సంతకం చేసిన దరఖాస్తుల స్కాన్ ప్రతులను బీమా సంస్థకు పంపించాలని సీఎస్ సూచించారు. డిజిటల్ రికార్డుల్లోనూ కచ్చితత్వం పాటించాలని స్పష్టం చేశారు.

కలెక్టరేట్లోని సమావేశ మందిరం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు



చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పథకం వివరాలు అందరికీ తెలిసేలా గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ఇందిరమ్మ బీమా పథకం ప్రక్రియ పూర్తి చేసేందుకు గ్రామాల్లో అవసరమైన కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు సమకూర్చుకోవాలని చెప్పారు. బీమా దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియను తప్పులు లేకుండా పూర్తి చేయాలన్నారు. సంబంధిత అధికారులు అంతా డిజిటలైజేషన్ ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు.ఈ వీసీలో అదనపు కలెక్టర్ లు వెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, సిపిఓ గంగారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రబీ ప్రణాళిక.. విద్య, భూసేకరణపై ప్రత్యేక దృష్టి!

- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి.. కీలక అంశాలపై నిర్దిష్ట కార్యాచరణతో ముందుకెళ్లాలి - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును నిరంతరం పర్యవేక్షించాలని, సగటున రాష్ట్రస్థాయిలో విద్యార్థుల హాజరు 73.74 శాతం ఉండగా, జిల్లా స్థాయిలో 72.21 శాతంగా ఉందని, ఉపాధ్యాయుల హాజరు రాష్ట్ర స్థాయిలో 87.06 శాతం, జిల్లా స్థాయిలో 88.05 శాతంగా నమోదు అయిందని తెలిపారు. ఉపాధ్యాయుల హాజరుకు అనుగుణంగా విద్యార్థుల హాజరు పెరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల అభ్యసన ఫలితాలు మెరుగుపడేందుకు డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్‌ల వినియోగాన్ని పెంచాలని, మరిన్ని పాఠశాలలు, విద్యార్థులను వాటిలో భాగస్వాములను చేయాలని సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకుల విద్యాసంస్థలు, ఇతర విద్యాసంస్థలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మౌలిక సదుపాయాలను పరిశీలించాలని సూచించారు. సమగ్ర శిక్షా పథకం క్రింద చేపట్టిన సివిల్ పనుల పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో ప్రవేశాల లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా 96 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో 11 వేల 520 సీట్లకు గాను 7 వేల 107 ప్రవేశాలు నమోదుతో సుమారు 61.69 శాతం సీట్లు భర్తీ అయ్యాయని, సీట్ల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. డిగ్రీ కళాశాలలలో ఎఫ్.ఆర్.ఎస్. విధానంపై దృష్టి సారించాలని తెలిపారు.వీధి కుక్కల నియంత్రణకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలను, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీల ద్వారా ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని సూచించారు.జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ పరిధిలో చేపడుతున్న భూసేకరణ పనుల పురోగతిని సమీక్షించారు. భూసేకరణకు సంబంధించి అవార్డు జారీ, పరిహారం పంపిణీ, భూముల స్వాధీనం మధ్య ఉన్న వ్యత్యాసాలను తగ్గించాలని తెలిపారు. అవార్డు జారీ ప్రక్రియను



వేగవంతం చేయడంతో పాటు అర్హులైన భూయజమానులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని, భూసేకరణ ప్రక్రియను నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని తెలిపారు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రబీ సాగుకు సంబంధించి రైతులకు తక్కువ నీటి అవసరం ఉండే ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు రాయితీ విత్తనాల పంపిణీపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలను అధికారుల సమన్వయంతో క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నాణ్యమైన విద్యాబోధన జరిగేలా, ప్రభుత్వ విద్య సంస్థలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా.. ఇందిరమ్మ బీమా పకడ్బందీగా అమలు!

- ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో ఎలాంటి లోపాలు ఉండకూడదు
- అర్హులందరికీ ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపట్టాలి - ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి...

కుటుంబ పెద్దకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, గ్రామాలలో ఒకేసారి ఈ పథకాన్ని ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల19న ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా పథకాన్ని అధికారికంగా ప్రారంభించడం జరుగుతుందని, ఈ పథకం అమలులో జిల్లా కలెక్టర్లు పూర్తి నిబద్ధతతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. గ్రామాలలో అవసరమైన కేంద్రాలను ఏర్పాటు చేసి, గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 19 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించి, దరఖాస్తు ఫారాలు పంపిణీ చేయడంతో పాటు కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను సక్రమంగా సేకరించాలని ఆదేశించారు. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు చేయనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, కుటుంబ సభ్యుల వివరాల సేకరణలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ పథకానికి అర్హత పొందాలంటే సంబంధిత కుటుంబం తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారై ఉండాలని తెలిపారు.పథకం విధివిధానాలు, దరఖాస్తు ప్రక్రియ, అమలు తీరు గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని, క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు జిల్లాలో అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా ప్రణాళిక అధికారి పావయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

బ్యాంకింగ్ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- రైతుల పంట రుణాల రీషెడ్యూల్‌కు చర్యలు
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- సాంగిడిలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన శాఖ ప్రారంభం



అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

గ్రామీణ ప్రజలు, రైతుల ఆర్థికాభివృద్ధిలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తాయని, సాంగిడి పరిసర గ్రామాల ప్రజలు నూతనంగా ప్రారంభించిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు.శుక్రవారం బేల మండలం సాంగిడి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన శాఖను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కలెక్టర్ సందర్భంగా మాట్లాడుతూ.. బ్యాంకింగ్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు చేరువ కావడం వల్ల రైతులు, మహిళా సంఘాలు, కూలీలు, చిరువ్యాపారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలు తెరిచి పొదుపు అలవాటు చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆర్థిక సాయం, రాయితీ రుణాలు పొందేందుకు బ్యాంకు ఖాతాలు అవసరమని తెలిపారు. రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించకుండా బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందాలని సూచించారు.ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన వర్షాలు కురవక పంటలు దెబ్బతిని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతులను ఆదుకునేందుకే బేల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించామని కలెక్టర్ పేర్కొన్నారు. పంట నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహిస్తున్నారని, నష్టపోయిన ప్రతి ఎకరా వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తున్నారని తెలిపారు. కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులు బ్యాంకుల ద్వారా పొందిన పంట రుణాలను రీషెడ్యూల్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ అప్పారావు, శాఖ మేనేజర్ రోహిత్ శర్మ, సర్పంచులు భూపతిరెడ్డి,అశోక్ ఠాక్రే,నాయకులు రఘుకుల్‌రెడ్డి, రూపేష్ రెడ్డి, బాలచందర్, నాయబ్ తహసీల్దార్ వామన్, బ్యాంకు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలి

- మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు

మొదటి పేజీ తరువాయి....

నేటి యువత విద్యకు ప్రాధాన్యతనిస్తూ, ఉన్నత చదువులు చదివి స్వతంత్రంగా తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహించాలని సూచించారు.బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత బాలిక, బాలుడు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అవగాహన కల్పించాలని, బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం విధించే శిక్షల గురించి వివరించాలని అధికారులకు సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనలో మహిళా, శిశు సంక్షేమ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు కీలక పాత్ర పోషించాలని, బాల్య వివాహాలు జరగబోతున్నట్లు తెలిసినా, ఇప్పటికే జరిగిపోయినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5వ తేదీ నుండి 16వ తేదీ



వరకు పాఠశాలలలో, 17వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 27వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, వాటి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. 28వ తేదీ నుండి డిసెంబర్ 21వ తేదీ వరకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ బాల్య వివాహాలకు సంబంధించి చైల్డ్ హెల్ప్‌లైన్ నం.1098 ద్వారా ఫిర్యాదులు అందుతున్నాయని, ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ స్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలని, జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, రెవెన్యూ, మహిళా, శిశు సంక్షేమ, పోలీస్ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

50 శాతం హాజరు ఉంటేనే పరీక్షాకేంద్రం

-డివిఈఓ జాదవ్ పరశురాం

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వం ఇప్పటికే యూనిఫాం,టై, షూస్,బెల్టు,నోటు పుస్తకాలను ఉచితంగా అందిస్తుందని, త్వరలో మధ్యాహ్న భోజనాన్ని కూడా ప్రారంభించేందుకు యోచిస్తుందని తెలిపారు.అన్ని రకాల మౌలిక వసతులు, అనుపమజ్ఞులైన లెక్చరర్లచే ఒత్తిడి లేని చదువులున్నా నిర్లక్ష్యంతో కనీసం 50% హాజరు లేనట్లయితే పరీక్షా కేంద్రాన్ని రద్దు చేస్తానని హెచ్చరించారు. ప్రతి విద్యార్థి పట్టుదల,ఏకగ్రతలతో చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో స్థిరపడాలని తాము ఆకాంక్షిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం నీటి శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అదుముల విజయలక్ష్మి, అధ్యాపకులు గౌతం, వెంకటేశ్వర్,వినోద్ శ్రీనివాస్,ప్రమీల రాణి, నవీన్,చిన్నయ్య,మహేందర్, సాయినాథ్,హరీష్,శ్రీధర్,ఉన్నారు.



ప్రపంచ పెట్టుబడులకు తెలంగాణే గమ్యస్థానం!

- మౌలిక సదుపాయాలు, నైపుణ్య మానవ వనరులు.. - అనుకూల వాతావరణంతో పెట్టుబడులకు స్వర్గధామంగా తెలంగాణ - భారత్ సమ్మిట్‌తో ప్రపంచానికి చాటిచెబుతున్నాం - సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి...

గతేడాది కూడా భారత్ సమ్మిట్‌ను నిర్వహించామని తెలియజేస్తూ, పెట్టుబడులను ఆహ్వానించడంలో తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళుతోందన్నారు. భారత్ సమ్మిట్‌కు జాతీయ స్థాయిలోనే కాకుండా దాదాపు 70 దేశాలకు చెందినవివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతినిధులు, మంత్రులు, పర్యావరణవేత్తలు,పెట్టుబడిదారులు, జర్నలిస్టులు,సుమారు 100మంది ప్రతినిధులను ఆహ్వానించినట్టు తెలిపారు.రెండు రోజులపాటు వివిధ సెమినార్లు నిర్వహించి,తీర్మానాలు చేయడం ద్వారా తెలంగాణలో ప్రజాస్వామిక వాతావరణం, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని చాటిచెప్పాలనుకున్నామని వివరించారు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన ప్రతినిధులు భారత్ సమ్మిట్ నుంచి తిరిగివెళ్లేప్పుడు వారు తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానంగా పర్యావరణం, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులు, మానవ



వనరులు, వాతావరణం వంటి ప్రధాన అంశాలపై చర్చలు జరుగుతాయన్నారు. ప్రజాస్వామ్యంలో చర్చలు, సంప్రదింపుల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని,సదస్సుల్లో అందరి అభిప్రాయాలను తెలుసుకుని అందులో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తామని చెప్పారు.దేశంలో గిగ్ వర్కర్స్ ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ప్లాట్‌ఫామ్ వర్కర్లు, కొరియర్లు, డ్రైవర్లు, ఇళ్లల్లో పనిచేసే వారు, ఇతర కార్మికులకు ఎలాంటి రక్షణ లేదని చెప్పారు. వారిని ఆదుకోవాలన్న లక్ష్యంతో తెలంగాణ దేశంలోనే అత్యుత్తమ గిగ్ వర్కర్స్ పాలసీని తీసుకొచ్చిందని ముఖ్యమంత్రి చెప్పారు.గిగ్ వర్కర్స్ పాలసీని ఆవిష్కరిస్తున్న నేపథ్యంలో ఆ కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ప్రభుత్వం ఆహ్వానించినట్టు తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో కూడా రాహుల్ గాంధీ తన సందేశం వినిపిస్తారని చెప్పారు. ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వం ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ – కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించి దానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ని ఆహ్వానించామని గుర్తుచేస్తూ, గతంలో ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ప్రతిపక్ష నేత అటల్ బిహారీ వాజ్‌పేయిని దేశ ప్రతినిధిగా విదేశాలకు పంపించిన సందర్భాన్ని గుర్తుచేశారు.సమ్మిట్‌ను గుడ్డిగా వ్యతిరేకించడం సమర్థనీయం కాదని అన్నారు. అర్థరహితమైన ఆరోపణలతో ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. భారత్ సమ్మిట్ విషయంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమ్మిట్‌పై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగాతీర్చిదిద్దడానికి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడానికి, తెలంగాణ గురించి ప్రపంచానికి తెలియజేయడానికి భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సాంస్కృతికంగా, సాంకేతికంగా హైదరాబాద్ ఎదిగిందని తెలియజేయడానికి, పెట్టుబడులను ఆకర్షించడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగమని అన్నారు. భుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలకు అడ్డుపడొద్దని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభకు కొదవలేదు
విద్యతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. శుక్రవారం బేల మండలంసాంగిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో నిర్వహించిన



సాంస్కృతిక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పుస్తక జ్ఞానంతో పాటు సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. వీటి ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత పెంపొందుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ అపారమైన ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్యా అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో నిరంతరం శ్రమిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి ప్రోత్సహించాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తూ వారి విద్యాభ్యాసంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, నిర్వహణ పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను కలెక్టర్ తిలకించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాడి సుదర్శన్, గ్రామ సర్పంచ్ భూపతి రెడ్డి, ఉపసర్పంచ్ జిమ్మ శేఖర్, ఎంపీడీఓ మహేష్, డిప్యూటీ తహసీల్దార్ వామన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా రీ సర్వే చేపట్టాలి
- తప్పులకు, వివాదాలకు తావులేకుండా సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

జిల్లాలో చేపడుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను ఎలాంటి తప్పులు, వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం రీ సర్వే పురోగతిపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు పూర్తయిన సర్వే వివరాలను సమీక్షించారు. రీ సర్వే పురోగతిపై రోజువారీ నివేదికలు సమర్పించాలని సూచించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సర్వే పరికరాలకు అదనంగా మరికొన్ని రోవర్లను త్వరలో సమకూర్చనున్నట్లు తెలిపారు.సర్వే పూర్తయిన అనంతరం రైతులకు భూముల వివరాలను తెలియజేయాలని, ఎలాంటి అపోహలు, వివాదాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని స్పష్టం చేశారు. సర్వే నిర్వహణతో



పాటు రికార్డుల భద్రతకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. భూముల రీ సర్వే పూర్తయితే ప్రస్తుతం నెలకొన్న అనేక భూ సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు భవిష్యత్తులోనూ వివాదాలు తలెత్తకుండా ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. రీ సర్వే ప్రక్రియను తహసీల్దార్లు నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్ణీత లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, ఖైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నపై దాడిని తీవ్రంగా ఖండించిన శ్రీనివాస్ రాంటెంకి

బెల్లంపల్లి, (సత్యదీపిక ఉదయం)

తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ రాంటెంకి తీవ్రంగా



ఖండించారు. బీసీ రాజ్యాధికార యాత్రను ఎట్టి పరిస్థితుల్లోనైనా అడ్డుకోవాలనే కుట్రలో భాగంగానే ఈ ఘటన జరిగి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు.తీన్మార్ మల్లన్న ప్రయాణిస్తున్న కారును లారీతో ఢీకొట్టి హత్యాయత్నానికి పాల్పడ్డారనే ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతున్నాయని పేర్కొన్నారు. ప్రమాద సమయంలో మల్లన్న కారులో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, అయితే కారు పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం ఉందని, వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మాతాశిశు మరణాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలి

- నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాదు ప్రతినిధి,సత్యదీపిక ఉదయం

జిల్లాలో మాతాశిశు మరణాలను పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు వైద్యాధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు.శుక్రవారం సాయంత్రం రిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్, చిన్నపిల్లల విభాగంలోని మెడికల్ నియోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎంఎన్ఐసీయూ)లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక ఇంక్యుబేటర్లు, వార్మర్ పరికరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. నవజాత శిశువుల ప్రాణాలను కాపాడటంలో ఆధునిక వైద్య పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని, వీటి ద్వారా శిశువులకు మరింత మెరుగైన వైద్య సంరక్షణ అందించేందుకు అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.మాతాశిశు మరణాల నివారణకు వైద్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్



సూచించారు. గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, హైరిస్క్ గర్భధారణ కేసులను ముందుగానే గుర్తించి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో, ప్రసవానంతరం తల్లీబిడ్డలకు అవసరమైన వైద్య సంరక్షణ అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.అనంతరం రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి, గర్భకోశ విభాగాలను సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలు, మౌలిక వసతులను పరిశీలించారు. అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అదికారులను ఆదేశించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాతాశిశు మరణాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, రిమ్స్‌లో వైద్య సదుపాయాల మెరుగుదల, ఆధునిక పరికరాల వినియోగం తదితర అంశాలపై కలెక్టర్ వైద్యాధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా నవజాత శిశువుల సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో రిమ్స్ కీలక పాత్ర పోషించేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాధన, సంకల్ప్ ప్రాజెక్టు రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ తనిగై నాథన్, వైద్యులు, ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు
పటిష్ట చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

నిర్మల్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను



ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి రోడ్డు భద్రతా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రహదారి ప్రమాదాలు పూర్తి స్థాయిలో నిర్మూలించేందుకు సంబంధిత అధికారులంతా కలిసి పని చేయాలన్నారు. బ్లాక్ స్పాట్ లు గుర్తించి, ఆ ప్రదేశాల్లో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. వేగ నియంత్రణలు, సూచికల బోర్డులను ఏర్పాటు చేయాలని చెప్పారు. రహదారుల వెంబడి అక్రమంగా వాహనాలు నిలిపితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లపై పశువులు సంచరించకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పశువులు రోడ్లపైకి వదిలే యజమానులకు జరిమానాలు విధించాలని పేర్కొన్నారు. అవసరమైతే పశువులను స్వాధీనం చేసుకోవాలని స్పష్టం చేశారు.రోడ్ల వెంబడి ఆక్రమణలు తొలగించాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను పూర్తి స్థాయిలో నిర్మూలించాలన్నారు.ఈ సమావేశంలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు తమ శాఖ పరిధిలో అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎప్పటికప్పుడు వాహనాల తనిఖీలు నిర్వహించి, డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్, హెల్మెట్ లేని డ్రైవింగ్ చేసే వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పారు. రహదారి భద్రతపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో రహదారి ప్రమాదాల నియంత్రణకు చేపట్టే కార్యక్రమాలన్నింటికీ పోలీసు శాఖ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవ రావు, ఖైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డీఎస్పీ శ్రీనివాస్, డిఎంహెచ్ఓ రాజేందర్, ఈఈ ఆర్ అండ్ బి సుభాష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో అంగరంగ వైభవంగా 'ఫుడ్ ఫెస్టివల్' - చిన్నారుల వంటకాలతో ఘుమఘుమలాడిన పాఠశాల ప్రాంగణం

ఖానాపూర్, నవంబర్ 13 (సత్య దీపిక ఉదయం).

ఖానాపూర్ పట్టణంలోని స్థానిక కృష్ణవేణి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం 'ఫుడ్ ఫెస్టివల్' – ఆహార పండుగ కార్యక్రమాన్ని అత్యంత అంగరంగ వైభవంగా



నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల డైరెక్టర్ గాండ్ల కీర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాలు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగుల రమేష్ మాట్లాడుతూ, నేటి కాలంలో చిన్నారులకు పౌష్టికాహారం యొక్క ప్రాముఖ్యత, ఆహారపు అలవాట్లు మరియు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ ఆవశ్యకతను వివరించారు. విద్యార్థులు స్వయంగా వివిధ రకాల వంటకాలను తయారుచేసి ప్రదర్శించడం అభినందనీయమన్నారు.ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు
- మస్కాపూర్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.

ఖానాపూర్,నవంబర్ 13, సత్య దీపిక ఉదయం.

ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల స్వయం పరిపాలన దినోత్సవం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా విద్యార్థులే బాధ్యతలు నిర్వహించి తోటి విద్యార్థులకు ఎంతో ఆత్మవిశ్వాసంతో పాఠాలు బోధించారు. ఉపాధ్యాయుల వస్త్రధారణలో హుందాగా తరగతి గదుల్లోకి అడుగుపెట్టిన విద్యార్థులు, నల్లబల్లపై పాఠ్యాంశాలను వివరిస్తూ చదువు బోధించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జాడి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించడానికి ఉపాధ్యాయులు ఎంతలా శ్రమిస్తారో, ఎంత ఓపికతో వ్యవహరిస్తారో ఈ రోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన అందరికీ అర్థమైందని వివరించారు. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందడమే కాకుండా, ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం మరింత పెరిగిందని అన్నారు. జిల్లా విద్యాధికారిగా వ్యవహరించిన బానవత్ ఉమేష్, ఏం.ఇ.ఓ గా దొనకంటి వేదశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా పస్పుల నిక్షిత్, పి.డి. గా గాజుల సాత్విక్, చెన్నవేని లక్ష్మణ్, ఉపాధ్యాయులుగా ఐనవేణి నందిని, మంద నాగచైతన్య, కడమంచి అంజన్న, తుర్కా ఆశ్రిత్ రెడ్డి మామిడాల శ్రీహితి, అద్వాల రామ్ మనోహర్, కన్నల్వార్ నవీన్ తో పాటు మరో 18 మంది బోధన చేశారు. వీరిని ఉపాధ్యాయ బృందం అభినందించారు.

